సాక్షి 24|7

విశాఖ సిటీ

శనివారం 6-1-2018



నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?




బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి

పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుపైను కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy		b	o	a	t	p	p
boat		x	y	b	c	e	o
star		f	s	e	m	a	t
potty		s	t	a	o	c	t
peach		y	a	c	s	h	y
beach		p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



సాక్షి 24|7

విశాఖ సిటీ

శనివారం 6-1-2018

తప్పు చేసిన వారెవరైనా

వదలం

-3లో



- సీపీపై యువతి వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయలేదు
- అందుకే శాఖాపరమైన చర్యలకే పరిమితమయ్యాం
- 'సాక్షి'తో నగర సీపీ యోగానంద్

ఫేస్‌బుక్ ప్రేమ పేరిట

వంచన

- రెండు నెలలు సహజీవనం చేసి స్టీల్‌ప్లాంట్ అధికారి పరార్
- బాధిత యువతి ఫిర్యాదు

-14లో



స్టీల్‌ప్లాంట్ అధికారి కృష్ణపాల్ సింగ్



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద దీక్షలో ఉన్న మత్స్యకార నాయకులు

మాటలు.. మంటలు

సీఎం వ్యాఖ్యలపై రగిలిపోతున్న మత్స్యకారులు

- తమ సామాజికవర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని కొద్దిరోజులుగా దీక్షలు
- ఎన్నికల్లో ఇచ్చిన ఈ హామీ నెరవేర్చాలని సీఎంను కలిసి వినతి
- ఆందోళనలతో రోడ్డెక్కితే సంగతి చూస్తా అని బాబు హెచ్చరిక
- రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి గంగపుత్రుల సమాయత్తం

ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు.. గంపగుత్తగా ఓట్లు కొల్లగొట్టారు.. ఇప్పుడదే హామీ అమలు చేయమంటే.. ఏరుదాటాక తెప్ప తగలేసిన చందంగా సీఎం మత్స్యకారులను కించపరిచేలా మాట్లాడటంపై గంగపుత్రులు అగ్రహోదగ్రులవుతున్నారు.. ప్రతిదానికీ రోడ్డెక్కితే తాట తీస్తా.. తోలుతీస్తా.. మీ సంగతి చూస్తా.. అని సీఎం చంద్రబాబు చేసిన హెచ్చరికలు, బెదిరింపులు మత్స్యకారుల్లో మంటలు రేపుతున్నాయి. సీఎం వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆ వర్గీయులు రగిలిపోతున్నారు. ఆ సామాజికవర్గీయులంతా ఏకమై ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. శనివారం విశాఖ నుంచే దానికి శ్రీకారం చుట్టేందుకు రాష్ట్రస్థాయి నాయకులు కూడా తరలివస్తున్నారు.

-14లో

అక్రమ షెడ్ల కూల్చివేత



- 'సాక్షి' వరుస కథనాలతో అధికారుల చర్యలు
- భూ అక్రమార్కులను వదలం
- జాయింట్ కలెక్టర్ సృజన స్పష్టీకరణ

-7లో

ఏయ్.. వాళ్లను బయటకు ఈడ్చేయండి!

- ప్రజా సమస్యలు చెప్పొద్దంటూ వైఎస్సార్ సీపీ నేతలపై బండారు ఆగ్రహం
- 70వ వార్డు జన్మభూమి వేదికపై ఎమ్మెల్యే చిందులు
- పరుష పదజాలంతో పోలీసులకూ హెచ్చరికలు

-11లో

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

Main Sponsor by
VAIBHAV JEWELLERS

Supported by
LUCKY shopping mall Visakhapatnam

Powered by
Cell Point

సమర్పిస్తున్నాం

ప్రతి రోజూ ఒక లక్ష నగదు బహుమతి తోపాటు

మరెన్నో కన్సలేషన్ బహుమతులు, చివరి రోజు స్పెషల్ డ్రాలో 2 బైకులు పొందే అదృష్టవంతులు మీ కస్టమర్లే కావచ్చు...

7వ సాక్షి పండుగ సంబరాలు

23 డిసెంబర్ 2017 నుండి 6 జనవరి 2018 వరకు

వైభవ్ జ్యూయలర్స్ వారి సౌజన్యంతో సాక్షి సమర్పిస్తున్న అతిపెద్ద షాపింగ్ ఫెస్టివల్ సాక్షి పండుగ సంబరాలు మీ కోసం 7వ సారి వచ్చేసింది. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో మంది లక్షాధికారులు అయ్యారు. అలాగే ఈ సంవత్సరం కూడా షాపింగ్ చేయండి లక్కీడ్రాలో రోజుకు ఒక లక్ష రూపాయల బహుమతి గెలుచుకోండి. అంతేకాక మీరు లక్కీడ్రాలో మరెన్నో బహుమతులు గెలుచుకోవచ్చు. డిసెంబర్ 23 నుండి క్రింది షోరూంలలో షాపింగ్ చేయండి లక్కీడ్రా కూపన్ పొందండి.

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి మళ్ళీ వచ్చింది.

SPECIAL DRAWS
Fascino
Vaishnavi Automobiles
OLIVE TVS

వివరాలకు : వి. గోపీకృష్ణ 9912222796

Co-Sponsors

SRI SRINIVASA YAMAHA | PPAF పద్మపూజిత ఫైనాన్స్ & గ్రూప్ | ANR SHOPPING MALL TEXTILES & JEWELLERY | BOY LONDON — Dwarakanagar, Visakhapatnam
bhoomatha | VARUN MOTORS PVT. LTD. AP's No.1 Dealer — We don't Sell. We Advise — MARUTI SUZUKI Way of Life! | SIRI VENKATESWARA Developers Pvt.Ltd. | MANGO HYUNDAI — Drive with us... Thrive with us...

Gift Sponsors

TMC — Touching Homes Hearts | GAYATRI HOME APPLIANCES Opp. Judge Court, Vizag 98491 33533 | CELKON Mobiles | Radio Partner: RED FM 93.5
GOTHISONS (since 1946) | GOTHISONS Shopping Mall — for all your Furniture, Home needs & Electronics | WHITE HOUSE FASHION FOR MEN | Anchoring Partner: Team

గమనిక : వైభవ్ జ్యూయలర్స్, లక్కీ షాపింగ్ మాల్, సెల్‌పాయింట్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రకటించిన షోరూములలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్లు పొందండి.

TIRUMALA BATTERY CARE
మావద్ద Inverter, UPS, Battery కొనుగోలు చేయండి లక్షాధికారి కండి
LUMINOUS
7-15-21, Behind 38 Bus Stop, NH-5 Road, Old Gajuwaka, VSP-26.
Ph: 0891-2766141, Cell: 98660 02549

FOR THIS NEW YEAR EVE SET THE TREND WITH OUR JEWELLERY
anahita — the fine art jewellery
NEW ARRIVALS
Balaji Nagar, Ph:2741115, 2551232

గోలి సన్స్
గోలి సన్స్‌లో కొనుగోలు చేయండి రోజుకు ఒక లక్ష గెలుపొందండి
విజయ ఇండక్షన్ స్టౌ + విజయ ఐరన్ బాక్స్ — ఎంఆర్‌పి ₹4,300/- ఆఫర్ ధర ₹2,018/-
లక్ష్మీ టేబుల్‌టాప్ వెట్ గ్రైండర్ + వాల్ క్లాక్ — ఎంఆర్‌పి ₹4,385/- ఆఫర్ ధర ₹2,018/-
హెడ్ ఆఫీస్ : సూర్యాబాగ్, సంపత్ వినాయక గుడి దగ్గర, ఎస్.ఎ.డి.కొత్త రోడ్డు, బాజి జం॥. ఎం.వి.పి.కాలనీ, సెక్టార్-3, రైతు బజార్, కంచరపాలెం, వాల్తేరు క్లబ్ ఎదురుగా, సిరిపురం రోడ్డు.

PGKలో షాపింగ్ చేయండి లక్షాధికారి కండి
పిజికె షాపింగ్ మాల్
చతుర్థ వార్షికోత్సవ శుభసందర్భంగా శారీస్‌పై 60% వరకు, రెడీమేడ్స్‌పై 30% వరకు ఆఫర్స్ కలవు.
DISCOUNT శారీస్‌పై UPTO 60%
DISCOUNT రెడీమేడ్స్‌పై UPTO 30%
Ph: 0891-6623409, 98491 37409
పూర్ణామార్కెట్, పందుంపుల్లల సందు, వెంకటరామా క్లాత్‌షాపు మేడపైన.

BanyanTree FACTORY OUTLET
THE MAGIC PRICE MENSWEAR
DWARAKANAGAR, GREEN PARK ROAD, MADHURAWADA, GOPALAPATNAM, ANAKAPALLI.

VUDA APPROVED PLOTS
సుఖీభవ స్వీట్ హోమ్స్‌లో ప్లాట్స్ కొనండి లక్షాధికారి కండి
SUKHIBHAVA SWEET HOMES PVT. LTD.
Regd. Off : # 47-7-15, 1st Floor, Sri Surya Arcade Nehru Bazar Road, Dwarakanagar, VSP-16
e-mail : mahussain63.sukhibhava@gmail.com
Ph: 0891-2588267,6668267

బిర్యాని తినండి రోజుకి 1 లక్ష గెలుపొందండి
Grand Alphaa Restaurants
Unlimited Biryani 149/-
Old Gajuwaka & Opp. Bhasyam School, NAD Kotha Road, Vizag.
98487 52049 | 98663 32923 | 91777 74777

మావద్ద ఫ్లాట్ కొనండి... లక్షాధికారి కండి
2 BHK, 3 BHK DELUXE FLATS FOR SALE
at Chinnamushidiwada Jn., BRTS Main Road
Work in Progress
Silver Springs — The Land Mark of Luxurious Living...
- A Gated Community Project
- Landscape Gardens
- Jogging Track
- Children Play Area
- Swimming Pool
- Provisional Store
- GYM
- Guest Rooms
- Multipurpose Hall
- Indoor Games

VRG
D.No.1-105, Chinnamushidiwada, BRTS Main Road Facing. Beside NRI Junior College, VIZAG
Cell: 96763 04444, 96765 04444, 70133 15747
E-mail: enquiry@vrginfra.com

---

888 Mobile Store
Inauguration Offer
మొబైల్ కొనండి 1 లక్ష గెలుపొందండి
Opp. Audi Showroom, New Resapuvanipalem Visakhapatnam. Ph: 95504 09550

శ్రీ హనుమాన్‌లో కొనుగోలు చేయండి రోజుకు లక్ష గెలుపొందండి
A Place where you meet taste of food buds
శ్రీ హనుమాన్ బేకరి & చైనీస్ రెస్టారెంట్
స్వీట్స్ & హామ్ ఫుడ్స్ (A/C)
Plot No. 93, Sector 3, M.V.P. Colony,
Cell: 99631 17788, 88973 67121

TIRUPUR SHOPPING MALL
Vishnu Traders
మావద్ద షాపింగ్ చేయండి రోజుకి 1 లక్ష గెలవండి
Best Quality Reasonable price 10% Discount
Opp. SBI, Dwarakanagar Main Road, Visakhapatnam -530016. Ph: 0891-2509724

Happy Shoppy
Your Happiness is Our Pleasure
A Complete Family Cloth Showroom
Sarees | Ladies Wear | Kids | Gents
షాపింగ్ చెయ్యండి రోజుకి 1 లక్ష గెలుపొందండి
Main Road, New Gajuwaka, Visakhapatnam, Main Road, Anakapalli
9346445898, 0891-2545898

స్వాతిలో ప్లాటు కొనండి...
95732 22999
98495 93699
రోజుకి 1 లక్ష గెలుపొందండి
అందరికీ అందుబాటులో
VUDA APPROVED PLOTS FOR SALE
SWATHI PROMOTERS (P) LTD.

మా వద్ద షాపింగ్ చేయండి రోజుకు 1 లక్ష గెలవండి
Sree కళామందిర్ వెడ్డింగ్ మాల్
శారీస్ డ్రెస్ మెటీరియల్స్ చుడీదార్
షీలామహల్ థియేటర్ ఎదురుగా, గాజువాక.

STBL PROJECTS LIMITED
Opp: Karnataka Bank, Sankaramatam Rd, Vizag
Cont: 9000484944, 9949141166, 9959222569
www.stbl.in

నేటి డ్రా

వేదిక :
వైభవ్ జ్యూయలర్స్, గాజువాక
సమయం : సా॥ గం॥ 4.30 ని॥లకు

తప్పు చేసిన వారెవరైనా వదలం: సీపీ

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: నేరాలు, ఘోరాలకు పాల్పడేవారు ఎంతటి వాళ్లయినా వదిలేది లేదని నగర పోలీస్ కమిషనర్ టి. యోగానంద్ స్పష్టం చేశారు. ఓ మహిళా ఫిర్యాదుదారుతో అసభ్యంగా ప్రవర్తించారన్న అభియోగంపై త్రీటౌన్ సీఐ బెండి వెంకటరావును సీపీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో 'పోలీసు తప్పులు సస్పెన్షన్‌తో సరా'.. అన్న శీర్షికతో శుక్రవారం సాక్షిలో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. పోలీసులైనా.. ఎవరైనా తప్పు చేస్తే చట్టం దృష్టిలో, తన దృష్టిలో ఒకటేనని వ్యాఖ్యానించారు.

వాస్తవానికి సీఐ వెంకటరావుపై వ్యక్తిగతంగా ఫిర్యాదు చేసేందుకు ఆ మహిళ నిరాకరించిందన్నారు. మహిళా ఎస్‌ఐతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులతో కౌన్సెలింగ్ (అవగాహన) ఇచ్చిన తర్వాత కూడా ఆమె సీఐపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదన్నారు. తనను ప్రేమ పేరిట మోసం చేసిన యువకుడి కేసు విషయమై తనతో సీఐ అభ్యంతరకరంగా మాట్లాడాడని ఫిర్యాదు చేయగా, వెంటనే ప్రాథమిక విచారణ చేపట్టి శాఖాపరమైన సస్పెన్షన్ చేశామని సీపీ చెప్పారు.

సాక్షి పండుగ సంబరాలు
05-01-2018న జరిగిన
డ్రా విజేతలు

స్థలం : వైష్ణవి ఆటోమొబైల్స్, NH-5, పంజాబ్ హోటల్ జం॥ (తేది : 05-01-2018)

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	కొనుగోలు చేసిన షోరూం
మొదటి రూ॥ లక్ష విజేత	080338	Y. Umasankar	Sri Hanuman Bakery
కన్సొలేషన్ బహుమతులు			
మొదటి బహుమతి	056700	A. Adhilaxmi	Lucky Shopping Mall
రెండవ బహుమతి	047012	Ashok	Cellpoint
మూడవ బహుమతి	041732	M. Kiran Prasad	Siri Venkateswara Developers
నాల్గవ బహుమతి	041899	Y. Renuka	Siri Venkateswara Developers
ఐదవ బహుమతి	039696	B. Anusha	Happy Shoppy
ఆరవ బహుమతి	002795	N. Mahalaxmi	Sukhibhava Sweet Homes (P) Ltd.

డ్రా వివరాలకు సంప్రదించండి : 9912220762

ఆవేదన తీరనిది

ఆరిలోవలో జరిగిన ఓ కుటుంబం సామూహిక ఆత్మహత్యల వెనుక ఆస్తి గొడవలే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. మృతి చెందిన రాజేష్ రెడ్డికి అతని కుటుంబం సభ్యులతో ఆస్తి వాటాల విషయంలో నిత్యం తగాదాలు జరుగుతుండేవి. తన అన్న కుమార్తెను కిడ్నాప్ చేసిన కేసులో రాజేష్‌రెడ్డి నిందితుడు. ప్రస్తుతం ఆయన బెయిల్ మీద బయటకు వచ్చి ఆరిలోవ ప్రాంతంలో జీవిస్తున్నాడు. కిడ్నాప్ కేసు విషయంలో రాజీ ప్రయత్నాలు సఫలం కాకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు నిర్ధరణకు వచ్చారు. అయితే తమ కుమార్తె రాసిన సూసైడ్ నోట్‌లో ఎవరో తనను వేధిస్తున్నట్టు పేర్కొందని, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆమె తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



విషాదంలో సౌమ్య తల్లి భాగ్యలక్ష్మి

- కుమార్తె మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు
- కుటుంబం ఆత్మహత్యకు ఆస్తి తగాదాలే కారణమా..
- తనను ఎవరో వేధిస్తున్నట్టు సూసైడ్ నోట్‌లో పేర్కొన్న సౌమ్య!
- ఘటనపై విచారణ చేపట్టాలని సౌమ్య బంధువుల డిమాండ్

ఆరిలోవ(విశాఖ తూర్పు)/డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ):

జీవీఎంసీ రెండో వార్డు పరిధి ముస్తఫాకాలనీలో గురువారం సాయంత్రం ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన దివిరెడ్డి రాజేష్‌రెడ్డి(35), అతని భార్య సౌమ్య(30), వారి పిల్లలు విష్ణుతేజ, జాహ్నవి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. పోలీసుల సమాచారంతో శుక్రవారం చెన్నై నుంచి సౌమ్య తల్లిదండ్రులు గురుస్వామి, భాగ్యలక్ష్మి, బంధువులు విశాఖ చేరుకున్నారు. ముందుగా ఆరిలోవ పోలీసులను కలసి జరిగిన విషయం తెలుసుకున్నారు. అక్కడి నుంచి వారు కేజీహెచ్ మార్చురీకి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఆస్తి తగాదాలే కారణమా..

రాజేష్‌కి అతని అమ్మానాన్నలతో పాటు అన్నయ్య శ్రీనివాసరెడ్డిల మధ్య కొంత కాలంగా వైరం నడుస్తోందని సౌమ్య తల్లిదండ్రులు తెలిపారు. ఆస్తి తగదా/మరేవో కారణాల వల్ల శ్రీనివాసరెడ్డి కుమార్తెను రాజేష్ కిడ్నాప్ చేశాడని, ఈ కేసులో దాదాపు రెండు నెలలు జైల్లో ఉన్నాడన్నారు. బెయిల్‌పై వచ్చిన తర్వాత అక్కడ బతకలేక రాజేష్ విశాఖపట్నం వచ్చేశారని చెప్పారు. ఈ కేసు విషయమై రాజేష్, శ్రీనివాసరెడ్డి మధ్య తరచూ చర్చలు జరిగేవని, శ్రీనివాసరెడ్డి ససేమిరా అనడంతో మనస్తాపానికి చెంది ఉంటాడని చెప్పారు. సమాజంలో తలెత్తుకోలేమన్న ఆవేదనతో కుటుంబమంతా ఇలా ఆత్మహత్యలు చేసుకుని ఉంటారని అభిప్రాయపడ్డారు. కిడ్నాప్ కేసుకు సంబంధించి మధ్యవర్తుల ద్వారా కూడా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇంతలోనే ఇంతటి ఘోరం జరిగిపోయిందని వాపోయారు. సౌమ్య రాసిన సూసైడ్ నోట్‌లో కొన్ని అనుమానాలు ఉన్నాయని, దీనిపై విచారణ చేపట్టాలని కోరారు. దీనిపై ఇన్‌చార్జి సీఐ షణ్ముఖరావు మాట్లాడుతూ పాత గొడవల కారణంగా ఈ ఆత్మహత్యలు జరిగినట్లు మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారంతో నిర్ధరణ అవుతోందన్నారు. రాజేష్ పెద్దగా చదువుకోలేదని, సరైన ఉద్యోగం కూడా లేదన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు గురయ్యాడని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడైన తండ్రి, ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అన్నయ్య ఎక్కువ ఆస్తి తీసుకున్నారనే అపోహతో ఉండేవాడన్నారు. ఈ కారణంతోనే రాజేష్, అతని భార్య ఈ చర్యకు పాల్పడి ఉంటారని సీఐ తెలిపారు. ఆయన తల్లిదండ్రులు, బంధువులు రావడం ఆలస్యం కావడంతో శుక్రవారం పోస్టుమార్టం చేయడానికి వీలుపడలేదన్నారు. శనివారం పోస్టుమార్టం జరిపి మృతదేహాలను అప్పగిస్తామన్నారు.



సౌమ్య తండ్రి గురుస్వామి, చెల్లెలు గురుప్రియ నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

సౌమ్య, పిల్లల శవ పంచనామా పూర్తి


సౌమ్య, ఇద్దరి పిల్లల శవ పంచానామాను శుక్రవారం కేజీహెచ్ మార్చురీ వద్ద పోలీసులు పూర్తి చేశారు. సమయం మించిపోవడంతో పోస్టుమార్టం జరగలేదు.

రాజేష్ బంధువులు ఎక్కడ?

రాజేష్ మృతి చెందినట్టు ఆరిలోవ పోలీసులు రాజేష్ కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చినప్పటికీ శుక్రవారం రాత్రి వరకూ ఎవరూ రాలేదు. రాజేష్ మృతదేహానికి సంబంధించి పోస్టుమార్టం చేసేందుకు శవ పంచనామా జరగలేదు. శనివారం రాజేష్ బంధువులు వస్తేనే గానీ ఆయన మృతదేహానికి పోస్టుమార్టం జరగదు.

వాట్సాప్ మేసేజ్ చూసి ఉంటే..





గురువారం ఉదయం 5.21 నిమిషాలకు సౌమ్య తన చెల్లెలకు వాట్సాప్‌లో పెట్టిన మెసేజ్

అక్క గురువారం ఉదయం 5.21 గంటలకు హాయ్ అని వాట్సాప్‌లో మేసేజ్ పెట్టింది. 5.23 గంటలకు ఆత్మహత్య చేసుకుంటున్నామని, తిరిగి అదే సమయానికి గుడ్ బై ఫర్ ఆల్ అని మేసేజ్ చేసింది. ఈ మేసేజ్‌లను నేను చూసుకోలేదు. సాయంత్రం 6 గంటల సమయంలో ఈ మేసేజ్‌లు చూసి వెంటనే ఆరిలోవ పోలీసులకు సమాచారం ఇచ్చాను. వారు తిరిగి 8.30 గంటలకు మాకు ఫోన్ చేసి కుటుంబమంతా చనిపోయినట్టు సమాచారమిచ్చారు. ముందే మేసేజ్‌లు చూసి ఉంటే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదేమో. అక్క, బావ మంచోళ్లు. బుధవారం రాత్రి కూడా అక్క ఫోన్ చేసి మాట్లాడింది. ఆలయంలో ఉన్నామని చెప్పి పిల్లలతో కూడా మాట్లాడించింది.

– గురుప్రియ, సౌమ్య సోదరి

కుమార్తె, అల్లుడి మధ్య తగాదాలు లేవు



కుమార్తె సౌమ్య, అల్లుడు రాజేష్ మధ్య ఎటువంటి తగదాలు లేవు. 2010లో వివాహమైంది. అప్పట్లో సిగ్నల్ టవర్స్‌లో పనిచేసేవాడు. అల్లుడు మంచోడు. అల్లుడికి, అతని కుటుంబసభ్యుల మధ్య కొంత కాలంగా వైరం నడుస్తోంది. బుధవారం రాత్రి సౌమ్య ఫోన్ చేసి అమ్మా అన్నం తిన్నావా అని అడిగింది. అప్పుడు కూడా నాతో ఏమీ చెప్పలేదు. బాగానే మాట్లాడింది. మరుసటి రోజు రాత్రి 8.30 గంటలకు చనిపోయినట్టు పోలీసులు తెలిపారు. ఇంత ఘోరం జరుగుతుందని అనుకోలేదు.

– భాగ్యలక్ష్మి, సౌమ్య తల్లి

ఎప్పుడూ అలా మాట్లాడలేదు



కుమార్తె గురుబాల (సౌమ్య) చాలా మంచిది. నాన్న నీవు మమ్మల్ని చాలా ఆదుకున్నావు. నిన్ను ఇక బాధపెట్టలేనని రెండు రోజుల కిందట ఫోన్లో చెప్పింది. అమ్మాయి నాతో ఎప్పుడూ సరిగ్గా మాట్లాడేది కాదు. అలాంటిది ఇలా చెప్పడంతో కొంత ఉద్వేగానికి గురయ్యాను. కుటుంబమంతా ఇలా చనిపోవడానికి కారణమేంటో తెలియడం లేదు. కుమార్తె రాసిన సూసైడ్ నోట్ ప్రకారం విచారణ చేపట్టాలి.

– గురుస్వామి, సౌమ్య తండ్రి

రాజీ చేసే ప్రయత్నం చేశా



రాజేష్, శ్రీనివాసరెడ్డి మధ్య రాజీ ప్రయత్నం చేశా. నా మేనకోడలు ఆత్మహత్య చేసుకునే ముందు రాసిన సూసైడ్ నోట్‌పై పలు అనుమానాలు ఉన్నాయి. మేనకోడలును తనను ఎవరో వేధిస్తున్నట్టు ఆ లేఖలో రాసింది. వారిని ఎదురించే ధైర్యం లేకనో.. సమాజంలో తలెత్తుకోలేకనో.. ఇలా చేసుకుని ఉంటుంది. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలి.

– ఎం.శ్రీనివాసులరెడ్డి, సౌమ్య మేనమామ

ఎట్టకేలకు విశాఖ పోలీసులకు బెయిల్

కుటుంబ సభ్యుల్లో ఆనందం

విశాఖ క్రైం: దొంగలను పట్టుకోవడానికి వెళ్లి అనూహ్యంగా రాజస్థాన్ ఏసీబీకి చెక్కిన విశాఖ జిల్లా పోలీస్ అధికారులకు శుక్రవారం హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో రెండు నెలల నిరీక్షణకు తెర పడింది. కాగా.. ఎప్పుడు పిలిస్తే అప్పుడు రావాలనే షరతుతో పాటు రూ.1.50 లక్షల పూచీకత్తుతో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. నగర శివారు పీఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో గతేడాది ఆగస్టులో ఒక వ్యక్తిని నిర్బంధించి రాజస్థాన్ ముఠా మూడు కిలోల బంగారు ఆభరణాలను దోచుకుపోయింది. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు నార్త్ సబ్ డివిజన్ క్రైం సీఐ ఆర్‌వీఆర్‌కె చౌదరి, మహరాణిపేట క్రైం ఎస్ఐ గోపాలరావు, పరవాడ క్రైం ఎస్ఐ షరీఫ్, వన్‌టౌన్ క్రైం కానిస్టేబుల్ హరిప్రసాద్‌లతో కూడిన బృందం రాజస్థాన్‌లో జోధ్‌పూర్‌కు వెళ్లింది. నిందితులను పట్టుకున్న తరువాత కొందరిని తప్పించేందుకు లంచం డిమాండ్ చేశారన్న అభియోగంతో అక్కడి ఏసీబీ అధికారులు మన పోలీసులను నవంబరు 5న అరెస్ట్ చేశారు. అక్కడ ఏసీబీ కోర్టు మన పోలీసులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయడంతో పోలీసులు రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ బెయిల్ పిటిషన్ విచారణ నవంబర్ 29న విచారణకు వచ్చింది. అప్పుడే బెయిల్ లభిస్తుందని ఆశించినా.. కోర్టు జనవరి 5వ తేదీకి వాయిదా వేసింది. ఎట్టకేలకు శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ రాజస్థాన్ హైకోర్టు తీర్పు చెప్పడంతో విశాఖ పోలీసులు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసింది. బెయిల్ వచ్చిన సందర్భంగా పోలీసు కుటుంబాలను 'సాక్షి' పలకరించింది. సీఐ ఆర్‌వీఆర్‌కే చౌదరి సతీమణి శ్రీలత మాట్లాడుతూ బెయిల్ వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. రెండు నెలలుగా ఎన్నో దేవుళ్లకు మొక్కుకున్నామన్నారు. ఈ సారి ఊరికెళ్లి సంక్రాంతిని జరుపుకుంటామన్నారు. సీఐ కుమారుడు శ్రీకాంత్ కళ్లలో ఆనందం కనిపించింది. నాన్నకు బెయిల్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పోలీస్ కమిషనర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

రౌడీషీటర్ హత్య కేసులో ఏడుగురి అరెస్టు

గాజువాక: అక్కిరెడ్డిపాలెంలో చోటు చేసుకున్న రౌడీ షీటర్ షేక్ కుమార్ హత్య కేసులో ఏడుగురు నిందితులను గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు ఈ కేసు వివరాలను వెల్లడించారు.

అక్కిరెడ్డిపాలేనికి చెందిన కాపుశెట్టి సురేష్ అలియాస్ పెట్ట, ఏలుచూరి సునీల్‌కుమార్ అలియాస్ నిక్కీ, ఏలుచూరి రాజ్‌కుమార్ అలియాస్ మిట్టు, కాపుశెట్టి హరినాథ్, బమ్మిడి ప్రదీప్, బొండా శ్రీకాంత్, కాదా నూకరాజు స్నేహితులు. వీరంతా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు విశాఖ డెయిరీ వెనుక భాగంలోని మల్లమ్మ పేరంటాలు మండపం సమీపంలో మద్యం సేవించారు. వారిలో సురేష్ అనే వ్యక్తి మరో ఇద్దరు వ్యక్తులను దిగబెట్టడం కోసం ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వేగంగా నడుపుకుంటూ వస్తున్నాడు. ఈ వేగాన్ని గమనించిన మరో వ్యక్తి వారిని ఆపి సంధుల్లో ఇంత వేగమేంటని ప్రశ్నించాడు. తాము రౌడీ షీటర్ షేక్ కుమార్ స్నేహితులమని, తమతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. దీంతో ఆ వ్యక్తి నేరుగా షేక్ కుమార్‌కు ఫోన్‌లో విషయం తెలిపాడు. వెంటనే అక్కడికి వచ్చిన కుమార్ వారితో వాదనకు దిగాడు. వాదన ముదిరి ఘర్షణగా మారడంతో సురేష్ తన స్నేహితులకు ఫోన్ చేసి పిలిచాడు. మిగిలినవారు కూడా అక్కడికి చేరుకున్న అనంతరం ఘర్షణ ఒక్కసారిగా వేడెక్కడంతో సురేష్, అతడి స్నేహితులు కత్తితో బెదిరించారు. పక్కనే ఉన్న సిమెంట్ పైప్‌తో కొట్టడంతో షేక్ కుమార్ అక్కడే ఉన్న సిమెంట్ గోలెంపై పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. రక్తపు మడుగులో పడి ఉన్న రౌడీషీటర్‌ను అక్కడే ఉన్న కొంతమంది నగరంలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స ప్రారంభించిన కొంత సేపటికే రౌడీషీటర్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధరించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్టు ఏసీపీ తెలిపారు. సమావేశంలో గాజువాక సీఐ ఐ.ఇమ్మానుయేలురాజు, ఎస్ఐలు భాస్కరరావు, పి.అప్పలరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు



వణికిస్తున్న వంతెనలు

- మాణిక్యాంబ కాలనీలో ప్రమాద ఘంటికలు
- కూలేందుకు సిద్ధంగా ఉన్న వైనం
- నిధులు మంజూరైనా కానరాని పనులు



కూలేందుకు సిద్ధంగా ఉన్న మాణిక్యాంబ కాలనీలోని రహదారి



శిథిలావస్థకు చేరిన వంతెనపై పాత పద్ధతిలోనే రేకుల ఏర్పాటు

మురళీనగర్: జీవీఎంసీ 38వ వార్డు మాణిక్యాంబ రజక కాలనీలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇక్కడి గృహ సముదాయాలను కలుపుతూ నిర్మించిన పాతకాలం నాటి వంతెనలు నివాసితులను వణికిస్తున్నాయి. అసలే లోతున ఉండే గెడ్డకు ఇరువైపులా విస్తరించి ఉన్న ఈ వాంబే కాలనీలో శిథిలావస్థకు చేరిన వంతెనలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఒక వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నాలుగు నెలలైన పూర్తి స్థాయి చర్యలు మాత్రం కానరావడం లేదు.

185 కుటుంబాలపై ప్రభావం..

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఇక్కడ తొమ్మిది బ్లాకుల్లో 185 ఇల్లను నిర్మించారు. వాల్మీకి ఆవాస యోజన పథకం కింద ఏడు బ్లాకుల్లో 165 ప్లాట్లు, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం పథకం నిధులతో రెండు బ్లాకుల్లో 20 ఇల్లు నిర్మించారు. వీటిని వృత్తిపనిపై జీవిస్తున్న పేద రజక కుటుంబాలను ఉచితంగా కేటాయించారు. చాలా ఏళ్ల తర్వాత కుళాయి సౌకర్యాన్ని కల్పించారు. వీరు చాకలి గెడ్డకు ఇరువైపులా ఉన్న నివాసిత బ్లాకులకు రాకపోకలు సాగించేందుకు వంతెనలు నిర్మించారు. ఇప్పుడవి కూలేందుకు సిద్ధంగా ఉండడంతో స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు.

భయం.. భయం...

ఈ కాలనీలో మూడు ఇనుప రేకుల వంతెనలను నిర్మించారు. రేకులు జంగుపట్టి, గొట్టాలు పాడైపోయి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. రాకపోకల సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని నివాసులు భయపడుతున్నారు. పూర్తిగా శిథిలమైన వంతెన స్థానంలో సిమ్మెంటు బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే పీ విష్ణుకుమార్‌రాజు చొరవ తీసుకుని రూ.15 లక్షలు మంజూరు చేశారు. దీని పనులకు నాలుగు నెలల కిందట ఆయన శంకుస్థాపన చేశారు. అయినా నిర్మాణం ఓ కొలిక్కి రాలేదు. ఒక వంతెనకు మాత్రం తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేశారు. ఇతర వంతెల స్థానంలో కొత్తవి నిర్మించాల్సి ఉంది. ఎగువ బ్లాకు వద్ద సిమ్మెంటు మార్గం గెడ్డను ఆనుకుని శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. కాలనీ మొత్తానికి నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ దెబ్బతింది. అధికారులు స్పందించి ఇక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పాత వంతనకే మరమ్మతు చేసి వదిలేశారు..

సిమ్మెంటు వంతెనలు నిర్మిస్తామన్నారు. ఒకదానికి నిధులు మంజూరు చేసి పనులు వాయిదా వేశారు. పాతదానికే మరమ్మతు చేసి వదిలేశారు. మూడు ఇనుప వంతెనల స్థానంలో కొత్తవి నిర్మించాలి. గెడ్డకు ఒకవైపు సిమ్మెంటు గోడలు నిర్మాంచాల్సి ఉంది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి. – **కే జయరాజు**, మాణిక్యాంబ రజక కాలనీ అధ్యక్షుడు

అధికారులు స్పందించాలి..

మా కాలనీ మొత్తానికి నిర్మించిన సెప్టిక్ ట్యాంకు పగిలిపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక్కడి వంతెనల మీద నడవాలంటే భయమేస్తోంది. ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు తీసుకెళ్లాం. అధికారులకు అంచనా వేయమని చెప్పినా దీనికి మోక్షం కలగలేదు. ఇక్కడి సమస్యలపై వారు స్పందించాలి.

– **వరహాలమ్మ**, స్థానికురాలు

రెండు నెలల్లో పూర్తి చేస్తాం..

ప్రస్తుతం నిధులు మంజూరైన.. వంతెన నిర్మాణానికి సంబంధించి మట్టి పనులు ప్రారంభమయ్యాయి. కాంక్రీటు పనులు ప్రారంభించడానికి కొంత కాలం పడుతుంది. రెండు నెలల్లో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఒక వంతెనకు పైన రేకులను మార్చాం.

– **గుప్తా**, ఏఈ, 38వ వార్డు

నీటి సరఫరా పునరుద్ధరణ



కుళాయి నుంచి వస్తున్న నీరు (ఇన్‌సెట్‌లో) నీటి సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన ఓవర్‌హెడ్ ట్యాంకు

అక్కయ్యపాలెం: జీవీఎంసీ 32వ వార్డు దాడి రామ్మూర్తి కల్యాణ మండపంలో గల టాయిలెట్లలో ఎట్టకేలకు కాంట్రాక్టర్ నీటి సరఫరాను పునరుద్ధరించారు. కల్యాణ మండపంలో టాయిలెట్లు ఉన్నా నీటి సదుపాయం లేక నిరుపయోగంగా మారాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, పలు పనులపై వచ్చే ప్రజలు టాయిలెట్ సదుపాయం లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులపై ఈనెల 4న 'నిరుపయోగం' అనే శీర్షికన 'సాక్షి'లో ప్రచురించిన కథనానికి అధికారులు, కాంట్రాక్టర్ స్పందించారు. హుటాహుటిన ఓవర్‌హెడ్ ట్యాంకు ఏర్పాటు చేసి, టాయిలెట్లకు కనెక్షన్లు ఇచ్చారు. పాడైన ట్యాప్‌లు తొలగించి కొత్త ట్యాప్‌లు బిగించారు. శుక్రవారం నీటి సరఫరా పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు

మర్రిపాలెం: ఏపీ గెజిటెడ్ ఎంప్లాయిస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్మిక, ఉపాధి, పరిశ్రమల శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, ప్రత్యేక కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఆర్ అండ్ బీ జంక్షన్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయాలను ఆన్‌లైన్ చేయాలని వినతి అందించారు. స్పందించిన మంత్రి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కేవీ స్వామి, ఉపాధ్యక్షురాలు డీ మంజుల, కార్యదర్శి వీ హనుమనాయక్, సహాయ కార్యదర్శి ఈ వెంకటరత్నం, కోశాధికారి టీ అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు ఆర్ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంపై గ్రామసభ



తోటవీధిలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు

కంచరపాలెం: జీవీఎంసీ 36వ వార్డు కంచరపాలెం పరిధి తోటవీధిలో శుక్రవారం జన్మభూమి–జ్ఞానభూమిలో విద్యా వికాసంపై గ్రామ ప్రజలకు సదస్సు నిర్వహించారు. వార్డు శానటరీ ఇన్‌స్పెక్టర్ కాకర శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ రాజు, ఆర్పీపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. విద్యార్థుల బడిబాటపై తల్లిదండ్రుల శ్రద్ధ తీసుకోవాలని హెచ్‌ఎం శ్రీనివాసరావు కోరారు. అనంతరం మహిళలకు రంగవల్లికలు నిర్వహించి బహుమతులు అందించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్ల కోసం జన్మభూమి కమిటీ సభ్యులకు దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో నాయకులు ఉమ, రాజు, బీఏ రాజు, సాయిలత, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారు ఆకస్మిక తనిఖీ

అక్కయ్యపాలెం: రైతులు పండించిన కూరగాయలనే బజారుల్లో విక్రయించాలని మార్కెటింగ్ శాఖ డీడీ పీవీ సుధాకర్ అన్నారు. నరసింహనగర్ రైతుబజార్‌లో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బజార్‌లోని స్టాల్స్, కూరగాయల నాణ్యత పరిశీలించారు. రైతులకు ఇచ్చిన కార్డుల్లో పేర్కొన్న కూరగాయలు అమ్మేలా చర్యలు తీసుకోవాలని ఎస్టేట్ ఆఫీసర్ జగదీశ్వరరావును ఆదేశించారు. రైస్, కిరాణా, సూపర్‌బజార్ షాపుల్లో స్టాక్‌కు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుబజార్‌లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సహాయకుడు సతీష్, బజారు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నరసింహనగర్ రైతుబజారులో తనిఖీ చేస్తున్న మార్కెటింగ్ శాఖ డీడీ సుధాకర్

ఉత్సాహంగా 'గ్యార్వీ షరీఫ్'

మర్రిపాలెం: మర్రిపాలెం ప్రాంతం జాకీర్ హుస్సేన్ నగర్‌లో మజీద్–ఈ–అల్ ఖాదీర్‌లో గ్యార్వీ షరీఫ్ వేడుకలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మసీదు ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వేడుకల్లో భాగంగా చందనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మసీదులో ప్రత్యేకంగా నమాజ్ ఆచరించారు. ఖురాన్ పఠించారు. సాయంత్రం మర్రిపాలెం పరిసర ప్రాంతాల్లో ముస్లిం సోదరులంతా ఐక్యత శాంతి ర్యాలిలో పాల్గొన్నారు. ఉర్సు కమిటీ అధ్యక్షుడు షేక్ నూరి, మసీదు కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు.



చందనోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ముస్లింలు

నేడు వైభవునికి ఆర్జిత సుప్రభాత సేవ

మురళీనగర్: ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి శనివారం ఆర్జిత సుప్రభాత సేవ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము గొల్ల సన్నిధి నిర్వహించి స్వామికి సుప్రభాతం వినిపిస్తారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామిని విశేషంగా అలంకరించి వెన్నతో తయారు చేసిన ప్రసాదాన్ని అందిస్తారు. ఆర్జిత సుప్రభాతాసేవా టికెట్టు తీసుకున్నవారిని మాత్రమే ఈ పూజలకు అనుమతిస్తారు. వీరికి ప్రత్యేక ప్రసాదాన్ని అందిస్తారు. మధ్యాహ్నం నారాయణ సేవ నిర్వహిస్తారు.

LOST ORIGINAL PASSPORT

I, YALABANDI SATISH KUMAR, S/o. Y.Venkata Rao. I Have Lost My Passport PPT NO : J2325391 Near Akkayyapalem While Travelling to NAD X Road. If Found Please Contact.

99126 77886

Services

BUSINESS OFFER



■లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సం|| :- 98484 88068/ 75055 56666 [V- 1530]

■SVR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. ఫోన్ :- 92461 47017/ 81868 72238 [V- 5433]

■KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సం|| :- 70861 71223/ 0891-2571223. [V- 9732]

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. © 99487 05090, 9160555654. [B-699567]

■ Wanted Independent Business Associates to Do Part/Full Time. work in Wellnes Industry to Make Extra Income. Age : 25+. Cont : 70322 25885 [V- 611599]

■ Train, Bus, Flight, Power Bills, House Tax, Money Transfer, Mini ATM, PAN, GST, Aadhar EKYC and many more online Services. Cont : 73961 72222. [V-73]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గెలవ్వ. © 96427 96420, 96427 96421 [O-617701]

ASTROLOGY



■దక్షిణ కెనరా ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తు నిపుణులు పండిట్ శ్రీ జె.డి.రావు గారు మీ యొక్క దీర్ఘకాలిక సమస్యలు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఆరోగ్యం సమస్యలు, ఆర్థిక పరమైన ఇబ్బందులు / సమస్యలు, భార్య భర్తల మధ్య వివాదాలకు మొదలగు అనేక సమస్యలకు త్వరిత మరియు శాశ్వత పరిష్కారం వెంటనే చెప్పగలరు. వివరాలకు సంప్ర : 99486 23227 [V-12012]

WEIGHT LOSS



■5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-15092]

DENTAL

■ Prajay Dental Clinic : Chinawaltair Main Road Nr. T.B.Hospital, NEAT & CLEAR PROCEDURES. All Dental Problems, Low-cost. Ph : 94419 17956 [V- 3427]

COMPUTER SERVICES



■కేవలం 2 గంటల్లో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద 2nd Hand Laptop & Computer అమ్మబడును / కొనబడును. PH: 98663 21992. [V- 2014]

AYURVEDIC



■శృంగార సమస్య శీఘ్రస్ఖలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గుళికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

PEST CONTROL



■ Hari Pest Control చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, నల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వ బడును. PH: 90100 01239, 90002 53382. [V- 617877]

BEAUTY INSTITUTE



■ శ్రీ షేడ్స్ బ్యూటీపార్లర్ & ఇన్‌స్టిట్యూట్. బ్యూటీషియన్, హెయిర్ రీప్లేస్‌మెంట్, టాటూస్ & ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు ప్రొడక్ట్స్ ఇచ్చి నేర్పించి & జాబ్ ఇప్పించబడును. మేక్ అప్ క్లాసెస్ కలవు. Ph : 80081 00418. [V- 617862]

OLDAGE HOME



■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 680436]

■ Elders Home గాజువాక & రైల్వే న్యూకాలనీ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు, మంచానవున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం. 24 గం|| వైద్య సేవలు. హోమ్ కేర్ సర్వీస్ కలవు. 87904 49799, 90103 92178 [V- 680441]

Real Estate

PLOT FOR SALE



■ 5 లక్షలకే ఇంటి స్థలం. Vuda Approved 100 Acres Gated Community Layout LIG, MIG, HIG, House Plots Near Thagarapuvalasa Ph : 94937 07594 [V- 680438]

■ కొత్తవలస ఏరియాలో ఇన్‌స్టాల్‌మెంట్ పద్దతిలో అతితక్కువ రేటుకే సైట్లు అమ్మబడును. మరియు 18 లక్షలకే ఇండిపెండెంట్ ఇల్లులు కలవు. ఫోన్ : 94945 13707. [V- 5448]

www.sakshi.com

100 గజాలు 2,90,000లకే

VZM నుండి 10 కి.మీ దూరంలో నేషనల్ హైవేకు అనుకుని నెలివాడ వద్ద 100 గజాలు 2,90,000/-లకే ఖాళీస్థలాలు ల్యాండ్ కన్వర్షన్, డ్రైనేజ్, 30 అ|| రోడ్డుతో అమ్మకమునకు కలదు.

సెల్ : 741 66 66 567

ఖాళీస్థలం అమ్మకమునకుకలవు

M.V.G.R.కాలేజ్ అనుకుని క్రికెట్ స్టేడియం ఎదురుగా ల్యాండ్ కన్వర్షన్‌తో మరియు 30 అడుగులు రోడ్డు, డ్రైనేజీతో ఉన్న ప్లాట్స్ అమ్మకమునకు కలవు.

సెల్ : 741 66 66 567

■ఉడా & SBI APP. రత్నగిరి హిల్స్ అనకాపల్లి AMAL కాలేజ్ దగ్గర అ|| సా||తో Plots అమ్మకం. 166 గ|| ఇల్లు 30 లక్షలు, 90 గ|| ఇల్లు 22 లక్షలు & 2 BHK అపార్ట్‌మెంట్ 20 లక్షలు. ఫోన్ : 94417 49359, 83175 60983. [V- 611]

■ 289 sq. yds Vuda Layout, west Facing with 40 ft. Road @ Subha Gruha, Phase-2, Nr.Neellakundila Jn., Opp.Ravi Raja Petrol Bunk is for Sale. Contact : 99597 21110 [V- 5437]

■భోగాపురం ఎయిర్‌పోర్ట్‌హైవేకు అనుకుని మరియు బీచ్ రిసార్ట్ ఉడా వెంచర్స్ గజం: 8000/- విజయనగరంలో 4000/- (లోన్ సదుపాయం కలదు) C:7997911911, 7799334841 [S - 614925]

SITE FOR SALE

■Residential 485 sq yards duvvada corner Plot & Industrial commercials for sale. Ph : 70320 09092. [V- 305]

FLAT FOR SALE



■ Group House 2 BHK N/F Registerd New Construction. Rs.23Lakhs Nr. Pinnacle Hospital, Aarilova. 2 Wheel Park Only. Ph : 99669 11795, 75692 45505 [V- 617869]

■ 3 BHK 1400 sft Delux Flat for Sale at Sivasakthinagar near by Kommadhi Junction (Shortly Ready to Occupy) Ph : 98484 92948 [V- 883714]

■ 910 sft 2 BHK Flat with bike & Car Parking at Gopalapatnam. Main Road Sukanya Theatre back side for Sale. Cont : 92905 80031 [V- 688814]

■3 BHK, East Facing 1335 sft & West -1300 sft Flats, Ready to Occupy @ Kommadi Road, Madhurawada. Phone : 92466 77480 / 77991 01270. [V- 69]

■కొత్తవలస నుండి 1 కి.మీ దూరంలో ఉడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకం కలవు. Hi Tech Home & Lands. Call: 94946 39797, 94929 10012 [S- 881402]

Wanted

■ మద్దిలపాలెంలో స్వీట్స్ & బేకరీలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర : 96661 68168, 73861 68168 [V- 617880]

■ State Bank of India Life Wanted Financial Advisors (Rtd All Dept Pvt/Govt Emp., Housewives, Chit Agents, Working Emp) Can Earn 25-50K P/M. P/F Time. Qlf : 10th. © 77939 56239 [V- 611592]

■ మా సంస్థలో Photoshop, Audio Video Editing & Spoken English నేర్పించి ఉద్యోగాలు కల్పించబడును. Accomodation కలదు. Con : Visual Arts, MM Complex, Anakapalle. Ph : 95152 10969, 84650 65405. [V- 525300]

■ మీ ప్రస్తుత ఉద్యోగానికి/చదువులకి ఎలాంటి ఆటంకం లేకుండా నిజాయితీగా ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో పార్ట్‌టైం 15 వేలు+, ఫుల్‌టైం 30 వేలు+ ఆదాయం సంపాదిస్తూ మీ కలల్ని నిజం చేసుకొనే గొప్ప అవకాశం ఆఫీస్ అడ్రస్ & ఉచిత సెమినార్ కొరకు సంప్ర || 70958 17777. [V- 617879]

■Waiters Male/Female Delivery Boys to work at Madhurawada Restaurant, Vizag. Free Food, Room, Good Salary. Contact : 93461 22991. [V- 122]

■SBI గ్రూప్‌లో లైఫ్ మిత్రాలు SM's పార్ట్‌టైమ్ కొరకు Rtd, VRS, హౌస్‌వైఫ్స్, టీచర్స్, పోస్టల్ & చిట్ ఏజెంట్స్, ఫైనాన్షియర్స్, బిజినెస్‌మెన్స్, PAN కార్డుతో. Q : 10th & above. Age : 28 to 60 yrs. సెల్ : 80746 65355. [V- 6171]

■S.C, S.T, B.C, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 79827 66511 [V- 6169]

■మా సంస్థ 22 సం||లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగా ప్రారంభించే మా బ్రాంచ్ ఆఫీస్‌లలో పర్మినెంట్‌గా జాబ్‌చేయుటకు 30 సం||లోపు యువకులు కావలెను. అర్హత : 10th to డిగ్రీ(పాస్/ఫె). సాలరీ+బస్‌పాస్+ట్రైనింగ్. 70935 59029. [V- 6163]

■ ఉద్యోగం లేదని చింతించకండి. Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, రిటైల్ సేల్స్‌ల్లో ఉచిత శిక్షణ, ఉచిత ఉపాధి కల్పించబడును. © 90003 79933, 77028 77632. [V- 5444]

■ ప్రముఖ H.P.L సంస్థ నందు రికార్డ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 8,000 సంప్ర : 89777 57873. [P- 926179]

■రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydeలో పనిచేయుటకు సూ||వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ||వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ||వైజర్స్, ఇన్సూరెన్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 + OTతో 18,000/- + బోనస్ 2 వేలు రూం+భో||ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■పార్ట్‌టైమ్‌గా మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) -20. జీ : 10,000/- & టీమ్ లీడర్స్-5. జీ : 15,000/-. అ : 10th to Degree. సంప్ర : 80964 38026. [V- 604]

■ Medical Coding Med lines provides Training with 100% Placement guidance in just 45 days. Contact: 6646606, 98664 44667. www.medlines.in [V- 627]

■సీతమ్మధారలో ప్రముఖ టైలరింగ్ సంస్థలో పనిచేయుటకు కటింగ్ మాస్టర్స్ & మెడల్ బ్లౌజెస్ కుట్టగలిగిన వారు కావలెను. © 99087 67681, 73865 59076. [V- 228]

■ నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్, పార్ట్ / ఫుల్ టైమ్ చేస్తూ హై ఇన్‌కం యర్న్ చేసుకునే అవకాశం. A:20+, Q:10th టు ఏదైనా డిగ్రీ. Un Emp/Emp.© 78423 19593 [B-889]

■ప్రముఖ ఇన్సూరెన్స్, టెలికం కంపెనీలో రైటింగ్ వర్క్ (రైటర్స్‌గా) చేయుటకు స్త్రీ/పు కావలెను. మీ ఏరియాలోనే అవకాశం. Q: 10th. 10 ఖాళీలు మాత్రమే కలవు. జీతం: 8 వేలు. Ph: 8297810970, www.homejob999.com [A-302]

■ విజయవాడలో పనిచేయుటకు స్పా థెరపిస్ట్‌లు కావలెను. వసతి సౌకర్యం. మంచి జీతం + ఇన్సెంటివ్స్. ఫ్రెషర్స్‌కి ట్రైనింగ్‌తో పాటు జ్యాబ్ గ్యారెంటీ © 84649 77776 [B-2575]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695931]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

- సాక్షి కథనంతో కదిలిన రెవెన్యు యంత్రాంగం
- అన్ని కోణాల్లో విచారణ– డిప్యూటీ తహసీల్దారు రవిశంకర్



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

మధురవాడ(భీమిలి) :

ఎట్టకేలకు అధికారుల్లో చలనం వచ్చింది. కోట్లు విలువ చేసే భూములు ప్రభుత్వ భూములు పరిరక్షణకు చర్యలు ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం సర్వే నెంబరు. 183/5 లో ఉన్న భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించారు. ప్రొక్లయినర్ మొరాయించడంతో తొలగింపు పనులకు ఆటంకం ఏర్పడింది.

ఇదీ పరిస్థితి

విశాఖ రూరల్ మండం జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని పరదేశిపాలెం సర్వే నంబరు. 183, 1,2,3,4,5,6,7,9, ఇతర సర్వే నంబర్లలలో సుమారు 25 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. సుమారు రెండు వందల కోట్లు పైన విలువ చేసే భూములను చెన్నా నర్శింగరావు, చెన్నా పైడిరాజు, బోని హరికృష్ణ, చెన్నా రమేష్ తదితరులు రెవెన్యూ అధికారుల, రియల్టర్లు సహాయంతో నిబంధనలకు విరుద్ధంగా కాజేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంత అయిపోతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై ‘షిట్..చీట్ చేశారు’ అనే శీర్షికన గురువారం...‘ఇన్నాళ్లూ ఏమైంది.. ఈ యాక్షన్’ అనే శీర్షికన శుక్రవారం వరసుగా కథనాల సాక్షిలో ప్రచురితం కావడంతో రెవెన్యూ అధికారులు ఉలిక్కిపడ్డారు. దీనిపై స్పందించిన విశాఖ రూరల్ మండల ఇన్‌చార్జ్ తహసీల్దారు, ఎస్‌డీసీ భాస్కరరెడ్డి క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. ఎట్టకేలకు ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

శుక్రవారం 183/5లో గల 3.29 ఎకరాల్లో గల అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. వీటిని సాయంత్రం 5గంటలు నుంచి 7 గంటలు వరకు ప్రొక్లయినర్ సహాయంతో మూడు భారీ పాకలు, రెండు రేకుల షెడ్‌లు కూల్చి వేశారు. ప్రొక్లెన్ మొరాయిండంతో ఇక్కడనే వ్యాపార కార్యకలాపాలకు వినియోగిస్తున్న మరిన్ని షెడ్‌లను శనివారం తొలగిస్తామని ఆర్‌ఐ రాంబాయి, యశ్విని తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ 3.29 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని, ఇందులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని, ఇతర భూముల విషయంలో కూడా గ్రౌండ్ స్టేటస్ రిపోర్టు తయారు చేశామని, దీనిని ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు. ఆక్రమణల తొలగింపులో సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్‌వోలు వర్మ, కె.అప్పారావు, శ్రీనివాసరావు, పద్మ ఆధ్వర్యంలో రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు స్టే ఆర్డరు ఉందని, దీనిని గౌరవించాలని ఇక్కడ నిర్మాణాలు చేసిన వారు అధికారుల దృష్టికి తీసుకురాగా..తహసీల్దార్‌ను సంప్రదించమని సూచించారు.



ఆక్రమణలు తొలగింపునకు ముందు దృశ్యం

ఈ భూములన్నీ 22ఏ జాబితాలోనే...

ఈ భూములు 22ఏ జాబితాలో చేర్చి రిజిస్ట్రేషన్లు నిషేధించామని డిప్యూటీ తహసీల్దారు రవిశంకర్ చెప్పారు. ఇవి 22ఏ జాబితాలో ఉండగా చెన్నా నర్శింగరావు, చెన్నా పైడిరాజు, బోని హరికృష్ణ, చెన్నా రమేష్ తదితరులు 22ఏ జాబితా నుంచి తొలగించమని గత ఏడాది కలెక్టరు దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తును 9–9–2017న కలెక్టర్ తిరస్కరించారు. ఇక్కడ భూములపై పూర్తి విచారణ జరుగుతోందని రవిశంకర్ చెప్పారు.

ఎంతటివారినైనా వదలం : జేసీ సృజన

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

ప్రభుత్వ భూమలుగా రికార్డుల్లో ఉన్న భూములను సిట్‌కు సమర్పించిన జాబితాలో చూపించకుండా.. గుట్టుగా కాజేసిన భూదందాపై ‘సాక్షి’లో ప్రచురితమైన కథనాలు కలకలం రేపాయి. భూ అక్రమార్కులు ఎంతటి వారైనా వదిలేది లేదని జేసీ సృజన హెచ్చరించారు. శుక్రవారం ఆమె సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ విశాఖ రూరల్ మండం జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని పరదేశిపాలెం సర్వే నంబరు. 183, 1,2,3,4,5,6,7,9, ఇతర సర్వే నంబర్లలలో సుమారు 25 ఎకరాలు ప్రభుత్వ భూమి వివరాలను రికార్డుల్లో చూపించకపోతే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. 22బై ఏ రికార్డులన్నీ సిట్ పరిశీలించలేదని, వివాదాల్లో ఉన్న భూములను మాత్రమే సిట్ పరిగణనలోకి తీసుకుని దర్యాప్తు చేపట్టిందన్నారు. ఆ ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి చదును చేసిన అక్రమార్కులు ఎంతటి వారైనా వదిలేది లేదని జేసీ స్పష్టం చేశారు. శాఖాపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్ జాతీయ యువజనోత్సవాలు



యువజనోత్సవాలకు రిహార్సల్స్ చేస్తున్న విద్యార్థులు

అగనంపూడి (గాజువాక): విశాఖ జిల్లా దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో సినీ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి జోష్ నింపనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 120 ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కళాశాలల నుంచి 20వేల మంది విద్యార్థులు ఈ యువజనోత్సవాల్లో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ క్రీడా, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించడం, తగిన గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతో విజ్ఞాన్ యువతరంగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, పరిపూర్ణాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల సీఈఓ పవన్‌కృష్ణ, పాఠశాలల డైరెక్టర్ అరుణా పప్పు, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు చల్లా నరసింహం, వై.శ్రీనివాసరావు, డీన్‌లు హరగోవిందరావు, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి రిహార్సిల్స్ నిర్వహించారు.



పోటీలు ప్రారంభిస్తున్న విజ్ఞాన్ ప్రిన్సిపాల్ నరసింహ

ఉత్సాహంగా క్రీడా పోటీలు : విజ్ఞాన్ యువతరంగ్‌లో భాగంగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా, ఆటల పోటీల్లో 50 ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలకు చెందిన 8వేల మంది పాల్గొని తమ సత్తా చాటాయి. 15 రోజుల నుంచి 2వందల అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ ఈ పోటీలు ఫైనల్ దశకు చేరుకోగా, ఫైనల్ పోటీలు శనివారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ చల్లా నరసింహం, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ హరగోవిందరావు, డీన్ (అడ్మిన్) కె.మధుసూదనరావు పాల్గొన్నారు.

స్టేట్‌మీట్‌కు పవర్‌లిఫ్టర్ల ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: నేషనల్ జూనియర్, మాస్టర్స్, వుమెన్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు రాష్ట్రజట్టుకు విశాఖ పవర్‌లిఫ్టర్లు ఎంపికయ్యారు. మెన్ విభాగంలో కె.యశ్వంత్, కె.సాయిచరణ్, ఆర్.అరుణ్‌సాయికుమార్ ఎంపికయ్యారు. వుమెన్‌లో కె.హిమబిందు, ఆర్.పూర్ణ, సీహెచ్.నిరుపమ మాస్టర్స్‌లో శేషుబాబు, అప్పారావు, బాస్కరరావు, సన్యాసిరావు ఎంపికయ్యారు. వీరంతా ఈనెల ఎనిమిది నుంచి కోయంబత్తూర్‌లో ప్రారంభం కానున్న నేషనల్ మీట్‌లో పాల్గొనున్నారని విశాఖ పవర్‌లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి ఎం.ప్రభాకరరావు తెలిపారు. ఎంపికైన సభ్యులను సంఘం ప్రతినిధులు కె.సూర్యనారాయణ, కోటేశ్వరరావు, ఆర్‌వీఎల్ఎన్ రత్నాకర్‌లు అభినందించారు.

ఎస్వీయూ, ఉస్మానియా, యోగి వేమన జట్ల ముందంజ

విశాఖ స్పోర్ట్స్: దక్షిణమండల అంతర వర్శిటీ క్రికెట్ టోర్నీలో తెలుగు రాష్ట్రాల విశ్వ విద్యాలయాల జట్లు ముందంజ వేశాయి. ఈ టోర్నీలో యోగి వేమన వర్శిటీ, శ్రీవేంకటేశ్వరా యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ జట్లు గెలుపొంది తదుపరి రౌండ్‌కు చేరుకున్నాయి. ఆతిథ్యం ఇస్తున్న ఏయూ జట్టుకు వాకోవర్ లభించింది. కాకతీయ వర్శిటీ 10 పరుగుల తేడాతో ఎస్‌కేడీ వర్శిటీపై విజయం సాధించింది. కేఎల్ వర్శిటీ, ద్రవిడియన్ వర్శిటీ, హైదరాబాద్ వర్శిటీ జట్లు పరాజయాలు పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఏయూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నీ మూడోరోజు పోటీలను ఐదు వేదికల్లో నిర్వహిస్తున్నారు.

చెన్నై, విశాఖ, కోల్‌కత పోర్టులకు టైటిళ్లు

- ముగిసిన మేజర్ పోర్ట్ క్రీడాపోటీలు

విశాఖ స్పోర్ట్స్:

ఆల్ ఇండియా మేజర్ పోర్ట్స్ క్యారమ్, చెస్, టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ శుక్రవారంతో ముగిసింది. క్యారమ్ టీమ్ చాంపియన్‌షిప్‌ను చెన్నై పోర్ట్, చెస్ చాంపియన్‌షిప్‌ను విశాఖ పోర్ట్ ట్రస్ట్ సాధించాయి. క్యారమ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో ముంబై పోర్ట్ ద్వితీయ స్థానంలో, జేఎన్‌పీటీ తృతీయ స్థానంలో నిలిచాయి. క్యారమ్ వ్యక్తిగత చాంపియన్‌షిప్‌లో చెన్నై పోర్ట్‌కే చెందిన ఎస్ రాజ్‌కుమార్, ఎస్ రాజాసెలెన్ తొలి రెండు స్థానాల్లో నిలిచారు. చెస్ టీమ్ చాంపియన్‌షిప్‌లో విశాఖ పోర్ట్, చెన్నై పోర్ట్, ముంబయ్ పోర్ట్ జట్లు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. చెస్ వ్యక్తిగత చాంపియన్‌షిప్‌లో జేఎన్‌పీటీకి చెందిన లాముచంద్ కృష్ణఠాకూర్, వసవే గోవర్ధన్ తొలి రెండు స్థానాల్లో నిలవగా వీపీటీకి చెందిన వేంకటేశ్వరరావు తృతీయస్థానంలో నిలిచాడు. టేబుల్ టెన్నిస్ టీమ్ చాంపియన్‌షిప్‌ను కోల్‌కత పోర్ట్ కైవసం చేసుకోగా ముంబై పోర్ట్, విశాఖ పోర్ట్ జట్లు తర్వాత స్థానాల్లో నిలిచాయి.

టీటీ వ్యక్తిగత చాంపియన్‌షిప్‌లో కోల్‌కత పోర్ట్‌కు చెందిన సౌమిక్ డి సర్కార్ విజేతగా నిలవగా వీపీటీకి చెందిన జీవీఎస్ రామారావుకు ద్వితీయ స్థానం లభించింది. పోర్ట్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల ముగింపు కార్యక్రమానికి వీపీటీ చైర్మన్ కృష్ణబాబు హాజరై విజేతలకు ట్రోఫీలందించారు.

ప్రజా సంకల్ప యాత్ర

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..




తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అకా






చెల్లెమ్మ అభివాదం..


జగనన్న అభిమానం..


రాజన్న బిడ్డను చూడాలని..

...స ఉత్సాహం


జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే
బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..


...లా చుట్టాలి..


అధైర్యపడొద్దు అండగా ఉంటా..

అభిమానం తోడుగా..


తాత కష్టం వింటున్న మనుమడు


...్కచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత


నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అనురాగ హారతి


గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక


యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు


కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత


గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా


సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..

ఉమాశంకర్‌ను వరించిన అదృష్టం

డీటీసీ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా 'సాక్షి' పండుగ సంబరాల డ్రా

పెదవాల్తేరు(విశాఖతూర్పు): 'సాక్షి' మీడియా సమర్పణలో జరుగుతున్న సాక్షి పండగ సంబ రాలలో భాగంగా 13వ లక్కీడ్రా కార్యక్రమం మద్దిలపాలెంలోని పంజాబ్ హోటల్ జంక్షన్‌లో గల వైష్ణవి ఆటోమొబైల్ షోరూంలో శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోడ్డురవాణా శాఖ డెప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు లక్కీ డ్రా ద్వారా రూ.లక్ష విజేతను ప్రకటించారు. హనుమాన్ బేకరీలో షాపింగ్ చేసిన వై.ఉమాశంకర్ (కూపన్‌నెంబర్ 080338) రూ.లక్ష విజేతగా నిలిచారు. అనంతరం సిబ్బంది, వినియోగదారులు కన్సొలేషన్ బహుమతుల నిమిత్తం డ్రా తీశారు. వైష్ణవి ఆటోమొబైల్స్ మేనేజింగ్‌డైరెక్టర్ దశరథరామిరెడ్డి పాల్గొనగా జబర్దస్త్ ఫేం ఫణి యాంకరింగ్‌తో అలరించాడు.


సాక్షి పండుగ సంబరాల డ్రా తీసిన డీటీసీ వెంకటేశ్వరరావు, తదితరులు

నేటి డ్రా

సాక్షి పండగ సంబరాలలో భాగంగా 14వ డ్రా కార్యక్రమం గాజువాకలోని వైభవ్ షోరూంలో శనివారం సాయంత్రం నాలుగున్నరకు జరుగుతుంది. రూ.లక్ష విజేతతోపాటు, ఆరు కన్సొలేషన్ బహుమతుల కోసం డ్రా తీస్తారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే

1.ఎ.ఆదిలక్ష్మి–లక్కీషాపింగ్‌మాల్
2.అశోక్–సెల్‌పాయింట్
3.ఎం.కిరణ్‌ప్రసాద్–సిరివెంకటేశ్వర డెవలపర్స్
4.వై.రేణుక–సిరి వెంకటేశ్వర డెవలపర్స్
5.బి.అనూష–హేపీషాపీ
6.ఎస్.మహాలక్ష్మి–సుఖీభవ స్వీట్‌హోం


'సాక్షి' సంబరాలు బాగున్నాయి



సాక్షి పండగ సంబరాలలో భాగంగా ఎంతోమంది వినియోగదారులకు బహుమతులు అందించడం బాగుంది. సాక్షి పండగ సంబరాల విజేతలకు అభినందనలు. వాహనాలు వినియోగించే వాహనచోదకులంతా విధిగా రోడ్డు రవాణా నిబంధనలు పాటించాలి. సురక్షిత డ్రైవింగ్‌తో కొత్త సంవత్సరం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నాం.

– ఎస్.వెంకటేశ్వరరావు, డెప్యూటీకమిషనర్, రోడ్డురవాణాశాఖ, విశాఖపట్నం.

ఈ భాగస్వామ్యం ఆనందదాయకం



సాక్షి పండగ సంబరాలలో మా సంస్థ కూడా భాగస్వామిగా ఉన్నందుకు సంతోషంగా వుంది. 'సాక్షి' పండుగ సంబరాలలో భాగంగా వినియోగదారులకు ముందే పండుగ శోభ వస్తోంది. 'సాక్షి' పండగ సంబరాల విజేతలకు అభినందనలు.

– దశరథరామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, వైష్ణవి ఆటోమొబైల్స్, విశాఖపట్నం.

'సారథి' సందడి


కేక్ కట్ చేస్తున్న చిత్ర కథానాయకుడు రేవంత్, చిత్ర యూనిట్

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): 'సారథి' చిత్రయూనిట్ వి మాక్స్ థియేటర్‌లో ప్రేక్షకులతో శుక్రవారం సందడి చేసింది. ఈ సందర్భంగా సినిమా కథానాయకుడు రేవంత్ మాట్లాడుతూ విశాఖలో ప్రతిభకు కొరత లేదన్నారు. ఎందరో యువ నటులు, దర్శకులు, రచయితలు ఉన్నారని, వీరి ప్రతిభను వినియోగించుకొంటే మంచి చిత్రాల నిర్మాణం జరుగుతుందని అన్నారు. అనుకున్న దానికన్నా ప్రేక్షకులు సినిమాను ఆదరించడం ఆనందంగా ఉందన్నారు. అన్ని కోణాలు కలబోసిన మంచి చిత్రంగా 'సారథి' ప్రేక్షకుల మదిని దోచుకుంటుందన్నారు. తన తొలి చిత్రాన్ని పేక్షకులు ఆదరించడం మరిచిపోలేని అనుభూతి అన్నారు. చిత్రానికి విజయవాడకు చెందిన అల్లం భువన దర్శక, నిర్మాత, కథా రచయితగా వ్యవహరించారని, ఇందులో నూతన నటి అనితారాణి కథానాయిక పాత్ర పోషించిందన్నారు. సినిమా విడుదలై ప్రతి సెంటర్‌ను సందర్శించి ప్రేక్షకులతో ఆనందాన్ని పంచుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్, కథానాయకుని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హస్తకళలను ప్రోత్సహించాలి


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ హరిబాబు



ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): భారత దేశ సంపదగా నిలుస్తున్న హస్తకళలను ప్రోత్సహించాలని ఎంపీ కె.హరిబాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సెంటర్ ఫర్ భారతీయ మార్కెటింగ్ డెవలప్‌మెంట్(సీబీఎండీ) నిర్వహిస్తున్న క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభిచారు. మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నైపుణ్యం, శిక్షణ ఉంటే ఇటువంటి కళలలో రాణించగలరన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మాధవ్, సోము వీర్రాజు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, కేవీఐసీ సౌత్ జోన్ సభ్యులు పాల్గొన్నారు.



కార్పొరేట్ సేవలో మోదీ ప్రభుత్వం!

- లాభాల్లో ఉన్న డీసీఐని ప్రైవేటీకరించడమా?
- 260కేంద్రాల్లో ప్రజాబ్యాలెట్‌లో నేతల ఆగ్రహం
- వైఎస్సార్‌సీపీ, కార్మిక సంఘాల, ఉద్యోగుల సంఘీభావం


మాట్లాడుతున్న సిటూ ఆలిండియా అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత తదితరులు


ప్రజా బ్యాలెట్‌లో పాల్గొన్న ఎల్ఐసీ ఉద్యోగినులు


ప్రజాభిప్రాయంలో వైఎస్సార్‌సీపీ నేతలు కోలా గురువులు, జాన్‌వెస్లీ తదితరులు


ఏయూ మాజీ వీసీ ప్రొఫెసర్ కె.వి.రమణ


బ్యాలెట్ అందిస్తున్న ఆర్టీసీ డ్రైవర్, ప్రయాణికురాలు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): డీసీఐని విక్రయించాలనే కేంద్ర నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిటూ, అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, కార్మికులు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, 260 కేంద్రాల్లో గురువారం 'ప్రజాబ్యాలెట్' నిర్వహించారు. జగదాంబ జంక్షన్‌లో సిటూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఆధ్వర్యంలో సంఘం ఆలిండియా అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్ని వేగంగా ప్రైవేట్‌పరం చేయడానికి మోదీ ప్రభుత్వం పూనుకుందని ధ్వజమెత్తారు. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పటికీ భారత్ నిలదొక్కుకుందని, అందుకు ప్రభుత్వరంగ సంస్థలే కారణమన్నారు. డీసీఐతోనే మోదీ ప్రభుత్వ దాడి ఆగదని, స్టీల్‌ప్లాంట్‌లో 10 శాతం షేర్లు అమ్మడానికి కూడా సిద్ధపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దేశద్రోహ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీ సంఘీభావం : వైఎస్సార్ సీపీ దక్షిణ సమన్వయకర్త కోలా గురువులు, పార్టీ రాష్ట్ర నాయకుడు బొల్లవరపు జాన్‌వెస్లీ ప్రజాబ్యాలెట్‌కు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కన్నా కార్పొరేట్ శక్తుల సేవకే మోదీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని దుయ్యబట్టారు. ప్రపంచంలోని టాప్–10 డ్రెడ్జింగ్ సంస్థల్లో విశాఖ యూనిట్ ఐదో స్థానంలో ఉండడం దాని సామర్థ్యాన్ని తెలియజేసినట్టేనన్నారు. దానిని ప్రైవేటీకరించడమంటే దేశ ద్రోహానికి పాల్పడడమేనన్నారు.

కార్మిక సంఘాల మద్దతు

ప్రజా బ్యాలెట్‌కు ఐఎన్‌టీయూసీ నాయకుడు కె.ఈశ్వరరావు, హెచ్ఎంఎస్ నాయకుడు కె.రామూర్తి, ఏఐటీయూసీ నాయకుడు జి.శంకరరావు, డీసీఐ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు వి.ఎస్.పద్మనాభరాజు, పబ్లిక్ సెక్టార్ కో–ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, సిటూ నాయకులు ఎం.సుబ్బారావు, డి.అప్పలరాజు, వై.రాజు, పోలేశ్వరరావు, ఎం.సూరీడు, ఐద్వా నాయకులు ఆర్.వరలక్ష్మి, ఎం.అన్నపూర్ణ, కె.మణి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీవీ శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు.

ప్రైవేటీకరణకే మోడీ ప్రభుత్వం మొగ్గు


ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ, సీపీఎం నేతలు బద్రీనాథ్ తదితరులు

మల్కాపురం(విశాఖ పశ్చిమ): పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించిన ప్రజాబ్యాలెట్‌లో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదండి బద్రీనాథ్ మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా నేతల ఆలోచనలు ఇలాగే ఉంటున్నాయని, వీరికి కావాల్సింది కేవలం ధనికుల సేవలేనని విమర్శించారు. డీసీఐపై కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు. పిలక రామ్మోహన్‌రెడ్డి, బల్లా లక్ష్మణరావు, సిటూ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, అప్పారావు, పెంటారావు, పైడిరాజు పాల్గొన్నారు. 47వ వార్డు లేబర్ జంక్షన్ వద్ద ఐద్వా నాయకురాలు ఆర్.విమల ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. కోరమాండల్, షిప్‌యార్డ్, డాక్‌యార్డ్, మల్కాపురం బస్టాప్ వద్ద జరిగిన కార్యక్రమాల్లో సిటు నేతలు పాల్గొన్నారు.

ఆస్తుల్ని తగ్గించి లెక్కగట్టడం దారుణం


ప్రజాబ్యాలెట్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు మళ్ల విజయప్రసాద్, తైనాల తదితరులు

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): మద్దిలపాలెం కూడలిలో నిర్వహించిన 'ప్రజాబ్యాలెట్'లో.. డీసీఐని ప్రైవేట్‌పరం చేయడం అన్యాయం అని వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, పార్టీ నేతలు తైనాల విజయకుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్‌లు ప్రజాబ్యాలెట్‌లో పేర్కొన్నారు. ఆస్తుల విలువ కట్టడానికి వేసిన కమిటీ డీసీఐ ఆస్తుల్ని చవకగా నిర్ణయించడం దారుణమన్నారు. సీపీఐ నగర కార్యదర్శి గంగారావు, సిటూ కార్యదర్శి ఆర్.వి.ఎస్.వి.కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ మార్కండేయులు, నగర కార్యవర్గ సభ్యుడు వామనమూర్తి మాట్లాడారు. వైవైఎస్సార్‌సీపీ నేతలు తిప్పల నాగిరెడ్డి, కంపా హనోకు, రవిరెడ్డి, పక్కి దివాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివరామకృష్ణ, మొల్లి అప్పారావు, పీతల మూర్తియాదవ్, అఖిలపక్ష సభ్యులు కుమారి, మణి పాల్గొన్నారు.

ఏయ్.. వాళ్లను బయటకు ఈడ్చేయండి!



- ప్రజా సమస్యలు చెప్పొద్దంటూ వైఎస్సార్ సీపీ నేతలపై బండారు ఆగ్రహం
- 70వ వార్డు జన్మభూమి వేదికపై ఎమ్మెల్యే చిందులు
- పరుష పదజాలంతో పోలీసులకూ హెచ్చరికలు

వినతులు ఇవ్వడానికి వచ్చిన వారిపై వేదికపై నుంచి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే బండారు, అతని కుమారుడు అప్పలనాయుడు

పెందుర్తి: 'సార్.. సింహాచలం దేవస్థానం పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కాక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు.. కానీ నేటికీ అది నెరవేరలేదు.. వరలక్ష్మీనగర్‌లో డంపింగ్ యార్డును తరలించాలి.. చీమలాపల్లిలో శ్మశానవాటిక నిర్మించాలి.. కల్యాణ మండపం ప్రారంభించాలి' జీవీఎంసీ 70వ వార్డు పురుషోత్తపురంలోని జన్మభూమి వేదికగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి ఆ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముమ్మన వెంకటరమణ విన్నపం.

'ఏయ్ ఎవరయ్యా మీరంతా.. వైసీపీ వాళ్లు సమస్యల గురించి చెబితే మేం వినం.. ఎవడయ్యా వీళ్లను ఇక్కడికి పంపింది.. పోలీసులూ ఏం చేస్తున్నారు (వారిని దుర్భాషలాడుతూ).. ముందు వైసీపీ వాళ్లందరినీ ఇక్కడి నుంచి ఈడ్చేయండి' అంటూ ఎమ్మెల్యే బండారు పోలీసులకు ఆదేశం.



తమ పార్టీ నేతలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని పోలీసులను ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అదీప్‌రాజ్

'ఏయ్.. ఫొటోలు కావాలా..రా పంపుతాను.. రాసుకో..రాసుకో..' అదే వేదిక మీద నుంచి జనం చూస్తుండగా సాక్షి పత్రిక విలేఖరికి ఎమ్మెల్యే బండారు పుత్రరత్నం అప్పలనాయుడు గద్దింపు.

జీవీఎంసీ 70వ వార్డు పురుషోత్తపురంలో శుక్రవారం జరిగిన జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మరోసారి తన నోటి దురుసును ప్రదర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరడానికి వచ్చిన ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ నాయకులపై కన్నెర్ర చేశారు. ఎన్నికల సమయంలో బండారు ఇచ్చిన హామీలను గుర్తుచేయడంతో పాటు.. ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరడంతో శివాలెత్తిపోయారు. ఏ ప్రతిపక్ష పార్టీలైనా సమస్యలను తన దృష్టికి తీసుకురావాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. పనిలో పనిగా సాక్షి మీడియాపై కూడా బండారు తన అక్కసును మరోసారి వెళ్లగక్కారు. ఎమ్మెల్యేతో పాటు తన కుమారుడి అవినీతి, అక్రమాలపై ఇటీవల వరుస కథనాలతో నిజాల నిగ్గు తేల్చుతున్న సాక్షిపై ఆయన పరుష వాఖ్యలు చేశారు. ఇదే వేదికపై ఎమ్మెల్యే కుమారుడు అప్పలనాయుడు మరో అడుగు ముందుకేసి అక్కడే ఉన్న సాక్షి విలేకరికి వేలు చూపుతూ.. 'ఈ గొడవ ఫొటోలు నేనే పంపుతాను.. రాసేయ్.. రాసేయ్' అంటూ బిగ్గరగా కేకలు వేయడంతో జనం నివ్వెరపోయారు.

వంత పాడిన పోలీసులు

ఈ క్రమంలో ఎమ్మెల్యే ఆదేశాలను పోలీసులు తూ.చ.తప్పకుండా పాటించారు. వేదిక వద్ద నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులను బలవంతంగా బయటకు లాక్కెళ్లిపోయారు. కాసేపటికి రంగప్రవేశం చేసిన పెందుర్తి సీఐ మురళి వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు ముమ్మన వెంకటరమణ, యువజన విభాగం అధ్యక్షుడు కోలా కిరణ్, నాయకులు చిప్పల చందు, జోబ్‌దాస్, సన్నీలను విచారించారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ 'తమ పార్టీ వారిని ఎందుకు విచారిస్తున్నారు' అంటూ పోలీసులను ప్రశ్నించారు. ఇలాంటి వేధింపులకు పాల్పడడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు వినను అని చెప్పడం బండారు దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని ప్రజాక్షేత్రంలో తిరగాలని హితవు పలికారు.



వినతులు ఇవ్వడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ 70వ వార్డు అధ్యక్షుడు వెంకటరమణ, నాయకులను దౌర్జన్యంగా బయటకు పంపుతున్న పోలీసులు

ప్రభుత్వ అంధ ఉద్యోగుల సమావేశం రేపు

పెదవాల్తేరు(విశాఖతూర్పు): లూయిబ్రెయిలీ 209వ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంధ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించనున్నట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ కెమిస్ట్రీ విభాగం సెమినార్ హాలులో ఆదివారం 9 గంటలకు జరిగే ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రవీంద్రబాబు, రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ జి.కోటేశ్వరరావు, తదితరులు హాజరు కానున్నారన్నారు. జిల్లాలోని అంధ ఉద్యోగులంతా ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఒక్క రోజులో 15 బ్రెజా కార్ల విక్రయం



కారు తాళాలు అందిస్తున్న వరుణ్ ఎండీ ప్రభుకిషోర్

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): వరుణ్ మారుతీ సిరిపురం షోరూంలో ఒకే రోజు 15 బ్రెజా కార్లను విక్రయించారు. ఈ మేరకు వరుణ్ గ్రూప్ కంపెనీ ఎండీ ప్రభుకిశోర్ వినియోగదారులకు తాళాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెజా కార్లు అధిక మైలేజ్ ఇస్తున్నాయన్నారు. రవాణశాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, జూమ్ కార్స్ కంపెనీ అసోసియేట్ బిజినెస్ మేనేజర్ ఎన్.సుధీర్‌కు 15 కార్లను డెలివరీ చేశారు. సేల్స్‌మేనేజర్ నవీన్, రవిశంకర్, వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ప్రాజెక్ట్ ఉత్కర్ష్ ప్రారంభం



ఉత్కర్ష్‌ను ప్రారంభిస్తున్న జీఎంవో ఆచార్య

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ ఉత్కర్ష్‌ను విశాఖ రీజియన్‌లో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రాజెక్ట్ ఉత్కర్ష జీఎంవో(బెంగళూరు) కె.పి.ఆచార్య, ముంబయి బీపీటీ హెడ్ దివాకర్ కామత్, యూనియన్ బ్యాంకు డీజీఎం సి.ఎం.వినోచలు రీజనల్ కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు 2018లో మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్ట్ ఉత్కర్ష్‌ను ప్రవేశపెట్టామన్నారు. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సేవలను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. తొలి విడతగా 19 శాఖలలో ఈ ప్రాజెక్ట్‌ను విశాఖ రీజయన్‌లో ప్రవేశపెట్టామన్నారు.

విమ్స్ చూపు అవుట్ సోర్సింగ్ వైపు

- అవుట్ సోర్సింగ్‌లో పలు విభాగాల నిర్వహణకు సన్నాహాలు
- పాలకవర్గ సభ్యులతో చర్చించిన వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి



విమ్స్ వైద్యులతో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పూనం

ఆరిలోవ(విశాఖ తూర్పు): విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)లో విభాగాలను అవుట్ సోర్సింగ్‌లో నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక్కడ సూపర్ స్పెషాలిటీ విభాగాలను పలు సంస్థలకు పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు అప్పగించే విధంగా వైద్యాధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం విమ్స్‌లో పాలక వర్గం సమావేశం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య పాలకవర్గం సభ్యులతో చర్చించారు. విమ్స్ అభివృద్ధికి దిశానిర్దేశం చేశారు. దీన్ని అభివృద్ధి పరిచి కేజీహెచ్‌లో లేని వైద్య సదుపాయాలు ఇక్కడ ఏర్పాటు చేయాలని ఆమె సూచించారని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.సత్యవరప్రసాద్ తెలిపారు. విమ్స్‌ను సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్‌గా తీర్చిదిద్దడానికి కృషి జరుగుతుందన్నారు. ఆసక్తి గల సంస్థలతో 10 ఏళ్లకు ఒప్పందం కుదుర్చుకుని, వారి నుంచి వచ్చిన ఆదాయంతో విమ్స్ అభివృద్ధికి వినియోగించాలని ముఖ్య కార్యదర్శి పూనం సూచించారన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సి.వి.రావు, డీఎంఈ డాక్టర్ సుబ్బారావు, రాష్ట్ర ఆరోగ్య సలహాదారు డాక్టర్ జితేంద్ర, శర్మ, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.సత్యవరప్రసాద్ పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ పరిధిలోకి

కమర్షియల్ స్టాళ్లు

సాక్షి ఎఫెక్ట్..

- ప్రస్తుత స్టాళ్ల లైసెన్స్‌తో పాటు వివరాల సేకరణ
- వీటి పరిశీలన అనంతరం.. నిర్దిష్ట విధివిధానాలు
- జిల్లా మార్కెటింగ్ శాఖ ఉపసంచాలకుడు సుధాకర్



డీడీ సుధాకర్

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): 'రైతు బజార్లలో కమర్షియల్ మాఫియా' శీర్షికతో ఇటీవల 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. ఆయా బజార్లలో కమర్షియల్ స్టాళ్ల వ్యాపారుల వివరాలను పరిశీలించే పనిలో మార్కెంటింగ్‌శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే వాటి వివరాలు సేకరించడంతో పాటు నిబంధనల ప్రకారం ఉన్నాయా? లేదా? అన్నదానిపై కసరత్తు చేస్తున్నట్టు జిల్లా మార్కెటింగ్‌శాఖ డీడీ సుధాకర్ వెల్లడించారు. శుక్రవారం ఎంవీపీ రైతు బజార్‌ను సందర్శించిన ఆయన ఆయా వ్యాపారుల నియంత్రణకు తీసుకుంటున్న పలు చర్యలను వివరించారు. ఆ వివరాలు ఆయని మాటల్లోనే..

చాలా వాటికి లైసెన్సుల్లేవు

రైతుబజార్లలోని వ్యాపారాలను మార్కెటింగ్‌శాఖ పర్యవేక్షణలోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం వివిధ శాఖలు రైతుబజార్లలో కొన్ని స్టాళ్లను నిర్వహిస్తున్నాయి. దీంతో వాటి నియంత్రణ ఈవోల పరిధిలో ఉండడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇటీవల పత్రికల్లో కూడా రావడంతో జేసీ సృజన కూడా స్పందించారు. ఆమె ఆదేశాల మేరకు ఆయా స్టాళ్లలో వ్యాపారం చేస్తున్న వారి వివరాలతో పాటు లైసెన్సులు పరిశీలిస్తున్నాం. వారు ఎప్పుడు అనుమతులు పొందారు, ఏయే వ్యాపారాలు చేస్తున్నారు.. వంటి వివరాలు సేకరించాం. అయితే కొన్ని చోట్ల వ్యాపారులకు లైసెన్సులు లేవని వెల్లడైంది. జేసీ ఆదేశంతో వేరే శాఖల ఆధీనంలో ఉన్న స్టాళ్లను కూడా మార్కెటింగ్ శాఖ పరిధిలోకి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. పూర్తి పరిశీలన అనంతరం విధి విధానాలు ప్రకటిస్తాం.

డిస్‌ప్లే బోర్డులో ఇక మూడు ధరలు

ప్రస్తుతం కూరగాయలకు సంబంధించిన ధరలను మాత్రమే రైతుబజార్లలో ఏర్పాటు చేస్తున్నాం. ఇక నుంచి రైతులు అమ్మాల్సిన ధరలతో పాటు హోల్‌సేల్ మార్కెట్, కమర్షియల్ స్టాళ్లలో విక్రయిస్తున్న నిత్యావసర వస్తువుల రేట్లను డిస్‌ప్లే బోర్డులో పొందుపరుస్తాం.

పండ్ల వ్యాపారులకు అద్దె

రైతుబజార్లలో నిబంధనల ప్రకారం సొంత సొలాల్లో పండించిన పండ్లను రైతుబజార్లలో విక్రయించుకోవచ్చు. కానీ పలువురు బయట హోల్‌సేల్ మార్కెట్‌లో కొని పండ్లను విక్రయిస్తున్నట్టు మాదృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రైతుబజార్లలోని పండ్ల వ్యాపారుల అర్హతను పరిశీలిస్తున్నాం. మార్కెటింగ్‌శాఖ బృందం వారి గ్రామాలకు వెళ్లి ఫీల్డ్‌విజిట్ చేయనుంది. తమ పొలాల్లో పండించినవి కాకుండా బయట కొనుగోలు చేసి రైతుబజార్లలో విక్రయాలు చేపడుతున్న రైతుల నుంచి అద్దె వసూలు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయనున్నాం.


విశాఖ సిటీ | శనివారం | జనవరి | 6 | 2018

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు
మాధవధార (మర్రిపాలెం) - గణేష్ : 97053 47488
కంచరపాలెం - జేవీ సాయిశంకర్ : 8106962675
తాటిచెట్లపాలెం - విజయ్‌కుమార్ : 9618048602

ప్రసంగాలతోనే సభ సరి

- 'జన్మభూమి–మా ఊరు'లో పథకాల వివరణతో కాలయాపన
- అసహనంతో వెనుదిరిగిన ప్రజలు

తాటిచెట్లపాలెం:

అబిద్‌నగర్‌లో గల షాదీఖానా కల్యాణ మండపంలో శుక్రవారం 33, 34 వార్డులకు జరిగిన ఐదో విడత 'జన్మభూమి–మా ఊరు' సభ ప్రసంగాలతోనే సరిపోయింది. ఉదయం ఎమ్మెల్యే పీ విష్ణుకుమార్‌రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గర్భిణులకు సీమంతం, బాలింతలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుమారు ఒంటి గంటన్నర వరకూ చేసిన ఎమ్మెల్యే ప్రసంగం.. పథకాల వివరణలతోనే సరిపోయింది. మధ్యలో అనేక మంది వినతులు వినాల్సిందిగా కోరినా ఆయన మాత్రం తన పంథాలో సాగిపోయారు. మరోవైపు.. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులతో మండపం నిండిపోయింది. చాలా మంది మహిళలు, వృద్ధులు బయట నిలడడే ఆయన ప్రసంగాలను విన్నారు. మరికొందరు అసహనంతో వెనుదిరిగారు. ఇంతమంది వస్తారని తాను ఊహించలేదని, ముందుగా తెలిసుంటే ఆరుబయటే సభ ఏర్పాటు చేసే వారమని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఓ యువకుడికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.86 వేల చెక్కును సాయంగా అందించారు. పేదప్రజలు ఎవరైనా సమస్యలు ఉన్నట్‌లెతై వెంటనే తన కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

2015 జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు సమర్పించిన లబ్ధిదారులకు ఇంతవరకు ఇళ్లు గానీ, పింఛన్లు గానీ మంజూరు కాలేదని చాలామంది వినతులు తీసుకురావడం కొసమెరుపు. మధ్యాహ్నం నుంచి సంబంధిత శాఖల అధికారులు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎస్ రమణమూర్తి, ఏఎంహెచ్‌వో డా.మురళీమోహన్, జీవీఎంసీ ఇంజినీరింగ్, ఏసీడీ, హౌసింగ్, సివిల్ సప్‌లెస్సై అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, బీజేపీ 34వ వార్డు అధ్యక్షుడు కొప్పిశెట్టి శంకరరావు, రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి నూకేశ్వరరావు, టీడీపీ 34వ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రాజు, మహిళా అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.


మండపంలో స్థలం లేక బయటే వేచి ఉన్న ప్రజలు


సామూహిక సీమంతంలో భాగంగా గర్భిణులకు సామగ్రి అందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సొంతింటి కోసం రెండేళ్లుగా..



సొంత ఇంటి కోసం 2015లో అర్జీ పెట్టాను. అప్పటి నుంచి అధికారులు, నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూనే ఉన్నాను. కానీ ఇంతవరకు ఇల్లు మంజూరు కాలేదు. మళ్లీ ఇప్పుడు అదే అర్జీని సమర్పిస్తున్నాను.

– అలబాల లక్ష్మి, రామచంద్రనగర్, 34వ వార్డు

రేషన్ కార్డు మంజూరు కాలేదు



గతేడాది జరిగిన జన్మభూమి సభలో రేషన్ కార్డు కోసం అప్‌లై చేశాను. అప్పటి నుంచి కాళ్లరిగేలా తిరుగుతున్నాను. ఇంతవరకు కార్డు మంజూరు కాలేదు. అనేక సార్లు మీసేవా కేంద్రాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు.

– బీ సుజాత, అక్కయ్యపాలెం, 33వ వార్డు

డీసీఐ ప్రైవేటీకరణపై ప్రజాబ్యాలెట్


కంచరపాలెంలో ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ, సీపీఎం నాయకులు

కంచరపాలెం: అత్యధిక లాభాలతో నడుస్తున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ)ను ప్రైవేటు పరం చేయొద్దని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ, సీపీఎం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కంచరపాలెం రైతుబజారు వద్ద ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేక మంది ఇందులో పాల్గొని సంతకాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, నగర కార్యదర్శి కాయిత పైడి రత్నాకర్, సీపీఎం నాయకులు మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, పెంటకోట రామారావు, ఒమ్మి అప్పారావు, ఎండీ జిలానీ పాల్గొన్నారు.

మురళీనగర్‌లో పింఛన్ల పంపిణీ


పింఛన్లు అందిస్తున్న స్థానిక నాయకులు

మురళీనగర్: మురళీనగర్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పింఛన్లు పంపిణీ చేశారు. జన్మభూమిలో భాగంగా టీడీపీ, బీజేపీ నాయకులు 39వ వార్డుకు చెందిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు అందించారు. పింఛన్లు అందించడంలో ఎదుర్కొంటున్న సమస్యలు, కొత్తవి కావాల్సిన అర్హులైన వారు మాధవదార వుడా కాలనీలో నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు. ఎమ్మెల్యే పీ విష్ణుకుమార్‌రాజుకు నేరుగా సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు ఎస్ రామకృష్ణ, నగర తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఎస్ వరప్రసాద్, శాంతి, లలితకుమారి, బిల్ కలెక్టరు లీలాకుమారి పాల్గొన్నారు.

నేడు ఘంటశాల సంగీత విభావరి

మురళీనగర్: మురళీనగర్ వైశాఖి స్పోర్ట్సు పార్కులో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఘంటసాల సంగీత విభావరిని నిర్వహించనున్నామని పార్కు అధ్యక్షుడు వీ దుర్గాప్రసాద్ తెలిపారు. మెలోడి క్రియేటర్స్ సంగీత కళాకారుల బృందం ఆరోజు సాయంత్రం 6 గంటలకు ఘంటసాల మధుర గీతాలు ఆలపిస్తారని.. మురళీనగర్ వాసులు, సంగీత ప్రియులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

దుర్గమాంబకు ప్రత్యేక పూజలు



కంచరపాలెం: గొల్లకంచరపాలెం దుర్గానగర్ ఆరాధ్యదైవం దుర్గామాంబ అమ్మవారికి పుష్యమా స తదియ శుక్రవారాన్ని పురస్కరించుకుని అర్చకుడు సుబ్రహ్మణ్యశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులపై నిర్లక్ష్య ధోరణి


కంచరపాలెం జోన్–2 ఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

కంచరపాలెం: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని జిల్లా కార్మికుల ఐక్య వేదిక(జేఏసీ) ఇన్‌చార్జి డీ చంద్రశేఖర్ ఆరోపించారు. కంచరపాలెం జోన్–2 ఏపీఈడీసీఎల్ కార్యాలయం వద్ద శుక్రవారం కాంట్రాక్ట్ కార్మికులు నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనకు దిగారు. అనంతరం కార్మికుల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారించాలంటూ డీఈ.. భాస్కరరావుకి ఓ వినతిపత్రం అందజేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టులు చెబుతున్నాయని, కార్మికుల్ని విద్యుత్ సంస్థలోకి విలీనం చేసి నిబంధనల మేరకే జీతాలివ్వాలని డిమాండ్ చేశారు. బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్లకు పీస్ రేట్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో జి.సంతోష్‌కుమార్, ఎం. ప్రవీణ్‌కుమార్, ఎస్. చంద్రశేఖర్, ఎ.రాజావర్మ, కె.వసంతరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

వైభవుని ఆలయంలో పాశుర విన్నపం

మురళీనగర్: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరంగనాథునికి పాశుర విన్నపం వినిపించారు. తెల్లవారుజామున వైభవునికి ప్రాతఃకాల పూజల ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గోదాదేవిని ఆలయంలో ప్రదక్షణ చేసి ఆమె తరపున శ్రీరంగనాథునికి తిరుప్పావైప్రబంధం నుంచి పాశుర విన్నపాన్ని చదివి వినిపించారు.

బంగారు గనుల చరిత్రపై పుస్తకావిష్కరణ


పుస్తకం ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు తదితరులు

సీతంపేట: భారతీయ సంస్కృతితో ముడి పడి ఉన్న బంగారం, బంగారం గనుల చరిత్రను పుస్తక రూపంలో తేవడం ఎంతో ప్రయోజనకరమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. రీజనల్ మైనింగ్ విశ్రాంత జియాలజిస్ట్ డాక్టర్ ఎ.శాంతారామ్ రచించిన 'ఫుట్ ప్రింట్స్ ఆఫ్ గోల్డ్ మైనింగ్–హెరిటేజ్ ఇన్ ఇండియా' పుస్తకాన్ని శుక్రవారం పౌరగ్రంథాలయంలో వీసీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బంగారం ప్రాముఖ్యత, గనుల నుంచి బంగారం సేకరణ, మన జీవితంలోకి బంగారం ఎలా ప్రవేశించింది, ప్రపంచంలోని బంగారు గనుల చరిత్రను పుస్తకంలో చక్కగా వివరించారన్నారు. 2009లో కర్ణాటకలోని కోలార్ బంగారు గనుల మూసివేత, మళ్లీ వాటిని తెరిపించేందుకు అనువైన సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికను పుస్తకంలో పొందుపర్చారన్నారు. ఇదే విషయాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాంతారామ్ వివరించారు. ప్రజాస్పందన అధ్యక్షుడు సి.ఎస్.రావు అధ్యక్షతన జరిగిన సభలో ఏయూ రిజిస్ట్రార్ వి. ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ చందు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

8న శ్రీనృసింహ దీక్షల విరమణ

- 14న సింహగిరిపై సంక్రాంతి సంబరాలు
- 16న గజేంద్ర మోక్ష ఉత్సవం
- 17న తెప్పోత్సవం
- దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ వెల్లడి
- – ఏర్పాట్లపై అధికారులతో సమావేశం

సింహాచలం(పెందుర్తి): సింహగిరిపై ఈ నెల 8వ తేదీన శ్రీనృసింహ దీక్షల విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ భోగి రోజున సింహగిరిపై సంక్రాంతి సంబరాలను, 16వ తేదీ కనుమ రోజున గజేంద్రమోక్ష ఉత్సవం, 17వ తేదీ పుష్యబహుళ అమావాస్య రోజు తెప్పోత్సవం(నౌకావిహారం)ను వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఈవో శుక్రవారం దేవస్థానంలోని పలు శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు. సమావేశంలో స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ఇన్‌చార్జి ప్రధానార్చకులు గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు, గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇంజినీరింగ్ అధికారులు కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు, రాంబాబు, తాతాజీ, ఏఈవోలు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

8 గంటల నుంచి దీక్ష విరమణ

ఈవో విలేకరులతో మాట్లాడుతూ నృసింహ దీక్షాధారులు ఈ నెల 8న దీక్ష విరమణ చేయాల్సి ఉంటుందని, ఇందుకు అనుగుణంగా ఆలయ ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న ఖాళీప్రదేశంలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తొలుత తిరుముడులతో స్వామిని దర్శించుకున్న అనంతరం ఉదయం 8 గంటల నుంచి దేవస్థానం వైదికులు దీక్షా విరమణ చేయిస్తారన్నారు. ఆ ప్రదేశంలోనే యాగశాల ఏర్పాటు చేసి హోమం నిర్వహిస్తారని తెలిపారు. దీక్షాధారులంతా వేదికపై ఉండగా శాంతికల్యాణం జరిపిస్తారని చెప్పారు.



సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఈవో రామచంద్రమోహన్

16న గజేంద్రమోక్ష ఉత్సవం

కనుమ పండుగ సందర్భంగా ఈ నెల 16న మధ్యాహ్నం 3.30 గంటలకు కొండదిగువ పూలతోటలో గజేంద్ర మోక్ష ఉత్సవం నిర్వహిస్తామన్నారు. 17వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో స్వామిని వేణుగోపాలుడిగా అలంకరించి వరాహపుష్కరిణిలో హంసవాహనంపై తెప్పోత్సవం నిర్వహిస్తామని తెలియజేశారు. జనవరి 10 నుంచి సింహగిరిపై దారోత్సవాలు, 11న కూడారై ఉత్సవం, 14న భోగిరోజు సాయంత్రం గోదా కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి సంబరాలు

ఈ నెల 14వ తేదీన భోగి నాడు సింహగిరిపై సంక్రాంతి సంబరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. మూడేళ్లుగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అదే రీతిలో ఈ ఏడాది కూడా రంగవల్లులు, హరిదాసులు, జంగమదేవర, గంగిరెద్దులు, మట్టిపొయ్యిలపై పాలు పొంగించడం తదితర కార్యక్రమాలతో పల్లెకళ ఉట్టిపడేలా సంబరాలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 గంటలకు ఆలయ రాజగోపురంఎదురుగా భోగిమంట వేస్తారని, పిల్లలకు భోగిపళ్లు పోసే కార్యక్రమం ఉంటాయన్నారు. ఆరోజు 60వేల మంది వరకు భక్తులు స్వామి దర్శించుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. చాలామంది రైతులు తొలిపంట సమర్పించేందుకు వస్తారని తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వైఫై సదుపాయం

స్మార్ట్ మీటర్ల పరిశీలనకు చర్యలు

మురళీనగర్(విశాఖ ఉత్తర): స్మార్ట్ సబ్‌స్టేషన్ కార్యక్రమంలో భాగంగా మురళీనగర్ 33/11కేవీ సబ్‌స్టేషన్‌కు ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తూ ఏపీ ఫైబర్ గ్రిడ్‌కు అనుసంధానించారు. ఈ సదుపాయంతో విద్యుత్ సిబ్బందికి ఇంటర్నెట్ అందుబాటులోకి వస్తుంది. మురళీనగర్ పరిధిలో ప్రయోగాత్మకంగా అమర్చిన 250 స్మార్ట్ మీటర్ల పనితీరు పరిశీలన, బిల్లుల చెల్లింపును ఇక్కడి నుంచే పర్యవేక్షించేందుకు ఈ ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఈ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరోధించేందుకు అదనంగా 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, అదనంగా రెండు బ్రేకర్లు, సింహాచలం నుం నేరుగా 11కేవీ లైను ఏర్పాటు చేసిన విషయం విదితమే. మూడు కిలోమీటర్ల వరకు చెట్లు ఉన్న ప్రాంతాల్లో కవర్డ్ కండక్టర్లనూ అమర్చారు. ఇప్పుడిక ఫైబర్ గ్రిడ్ అనుసంధానంతో పర్యవేక్షణ సులువు అవుతుందని అధికారులు తెలిపారు.



మురళీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అమర్చిన వైఫై పరికరాలు

దూరవిద్య బీఎడ్ ఫలితాలు విడుదల

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం నిర్వహించిన బీఎడ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసి ఏయూ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. వర్సిటీలో నాన్‌టీచింగ్ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు సైతం నెల రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని, విభాగాలలో నీటికొరత నివారించాలని, ఇంటర్ విద్యార్హతతో వర్సిటీలో కోర్సుల్లో ప్రవేశాలు, పీజీ కోర్సుల్లో ప్రవేశాల విధానం, సీబీసీఎస్‌లో విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవడం తదితర అంశాలపై ప్రశ్నలకు వీసీ సమాధానమిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, డీన్‌లు కె.నిరంజన్, కె.చంద్రమౌళి, దూరవిద్య సంచాలకులు బి.మోహన్, ప్రవేశాల సంచాలకుడు కె.రాజేంద్ర ప్రసాద్, పరీక్షల విభాగం అధికారులు సుధాకర్ రెడ్డి, ప్రకాష్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.



డయల్ యువర్ యూనివర్సిటీలో పాల్గొన్న వీసీ

అమ్మవారి సన్నిధిలో పూనం మాలకొండయ్య



పూజలు చేస్తున్న పూనం మాలకొండయ్య

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మిని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆమె అమ్మవారికి విశేష పూజలు చేశారు. వేదాశీర్వచనం అనంతరం అమ్మవారి ప్రసాదం అందజేశారు.

ముక్కాం తీర ప్రజల్ని తరలిస్తే మేలు

- జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచన
- సముద్రతీర ప్రాంత పరిశీలన
- త్వరలో కలెక్టర్‌కు నివేదిక



వివరాలు వెల్లడిస్తున్న విద్యాసాగర్

విశాఖ సిటీ: విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముక్కాం గ్రామం తీరప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను తరలిస్తే మేలని జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జి.వి. విద్యాసాగర్ సూచించారు. ఈ నెల ఒకటో తేదీన ముక్కాం గ్రామంలో 100 నుంచి 150 మీటర్ల మేర సముద్రం కోతకు గురైంది. తీరానికి ఆనుకొని నిర్మించిన సిమెంట్ రోడ్డు వరకూ కోరుకుపోవడంతో ప్రజలు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న సముద్ర గర్భ అన్వేషణలో సీనియర్ సైంటిస్టులు డా.అంబిలీ, డా. బాలచంద్రుడు, డా.కృష్ణప్రసాద్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించామని విద్యాసాగర్ తెలిపారు. ముక్కాం గ్రామంలో ఖోండలైట్ శిలలతో కూడిన హై నేరో ల్యాండ్ ఏర్పడటం వల్ల ఆటుపోట్ల వక్రీభవనం చెంది గట్టిగా తీరాన్ని తాకడం వల్ల కోతకు గురైనట్లు తమ పరిశోధనల్లో తేలిందని వివరించారు. సీఆర్‌జెడ్ నిబంధనల మేరకు తీరానికి 500 మీటర్ల లోపల ఎలాంటి నిర్మాణాలకు అనుమతించకూడదని సూచించారు. కోతకు గురైన ప్రాంతానికి సమీపంలో నివసిస్తున్న వారిని అక్కడి నుంచి తరలిస్తే మేలన్నారు. ఉప్పాడ ప్రాంతంలోనూ కోత తీవ్రత అధికంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. కోత తీవ్రత అధికం కాకుండా కాంక్రీట్ టెట్రాపోడ్స్, క్వాడ్రాపోడ్స్, హోలో క్యూబ్స్‌ని వేయవచ్చని.. శాండ్ బ్యాగ్స్‌ను లేయర్ల రూపంలో వేసినా కోతను నివారించవచ్చనీ తెలిపారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వరకూ ఉన్న తీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రదేశాలపై అధ్యయనం చేస్తున్నామని విద్యాసాగర్ వివరించారు. ముక్కాం గ్రామానికి సంబంధించిన నివేదికను సిద్ధం చేశామనీ, రెండు రోజుల్లో కలెక్టర్‌కు అందిస్తామని తెలిపారు.

జెర్రిపోతులపాలెం ఘటన దురదృష్టకరం

- ప్రభుత్వం తరపున ఆదుకుంటాం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని
- బాధితులకు పరామర్శ

పెందుర్తి: పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో టీడీపీ నాయకుల చేతిలో దాడికి గురైన దళితులను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పరామర్శించారు. శుక్రవారం గ్రామానికి వచ్చిన నన్నపనేని టీడీపీ నాయకుల చేతిలో వివస్త్రగా మారి తీవ్ర అవమానానికి గురైన బాధితురాలు రంజా దుర్గమ్మ, ఇతర బాధితులతో కాసేపు మాట్లాడారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తన వంతు సాయంగా కొంత నగదును దుర్గమ్మకు అందించారు. ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో ఆదుకునేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని, ఘటనకు సూత్రధారులపై కూడా కేసు పెట్టాలని నన్నపనేనికి బాధితులు విన్నవించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని, అయితే ఇక్కడ రాజకీయాలు వద్దంటూ ఆమె అక్కడి నుంచి నిష్క్రమించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉషారాణి, సీడీపీవో శ్రీవిద్య, సర్పంచ్ కోన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలు దుర్గమ్మతో నన్నపనేని

నాదబ్రహ్మకు నీరాజనం

వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

విశాఖ కల్చరల్: త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. త్యాగరాజస్వామి ఆరాధన ట్రస్ట్ స్థాపించి 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉత్సవాలను ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు డాక్టర్ అన్నవరపు రామస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో వీఎండీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు సిఎస్ఎన్ రాజు, ఐవిఎల్ శాస్త్రి, గోపాలరావు, వీఎండీఏ కార్యదర్శి జీఆర్‌కె ప్రసాద్(రాంబాబు),పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ పాల్గొని వీఎండీలోని త్యాగరాజ స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామస్వామి మాట్లాడుతూ కర్ణాటక సంగీతానికి మూలస్తంభంగా నిలిచిన త్యాగరాజ స్వామి భారతీయ సంగీతానికి నిధిలాంటి వారిగా కొనియాడారు. పుష్యబహుళ పంచమి నాడు ఆయన జయంతిని నిర్వహించడం, విశాఖలో త్యాగరాజస్వామి ఆరాధన ట్రస్టు రజతోత్సవాలు నిర్వహించడం రెండో తిరువయ్యారును తలపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రామస్వామిని రజత పురస్కారంతో సత్కరించారు. సాహితీవేత్త పేరాల బాలమురళీకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో తొలిరోజు నిష్ణాతులైన ఏడుగురు వీణా వాయిద్యకారుల సంగీతం అలరించింది. జోగలాంబ, డాక్టర్ మాధురిదేవి, డాక్టర్ పి. పద్మిని, డాక్టర్ ఎన్.కృష్ణవేణి, డాక్టర్ బి.కె.డి.ప్రసాద్, పి.పద్మరవిశంకర్, ఎస్.శ్రీలత వీణామాధురి శ్రోతలను సంగీత సాగరంలో ఓలలాడించింది.



రామస్వామిని సత్కరిస్తున్న నిర్వాహకులు

మత్స్యకారులంటే... అంత అలుసా?

- చంద్రబాబు అగౌరవ పరచడంపై మత్స్యకారుల మండిపాటు
- ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు పోరాటం
- రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం
- రిలే దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపిదేవి


ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తున్న మత్స్యకారుల ప్రతినిధులు

సాక్షి, విశాఖపట్నం: సువిశాలమైన సాగర తీరం...9 మండలాలు.వందకు పైగా గ్రామాలు..లక్షన్నరకు పైగా మత్స్యకార జనాభా. దాదాపు ఏడునియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయి లో గంగపుత్రులున్నారు.గడిచిన ఎన్నికల్లో వీరిని ఎస్టీల్లో చేరుస్తామంటూ హామీలు గుప్పించి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్ర బాబు ఇప్పుడు వారిపై చేసిన వ్యాఖ్యలు ఆ సామాజిక వర్గీయుల్లో తీవ్రఆగ్రహావేశాలు తెప్పిస్తున్నాయి. ఎస్టీలో చేర్చాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన మత్స్యకార నేతలను తొక్క తీస్తా..తాట తీస్తా..రోడ్డెక్కితే ఎక్కండి..మీ సంగతి చూస్తా అంటూ బాబు ఒంటికాలుపై లేచి చిందులు తొక్కడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. తమ మనోభావాలను దెబ్బతీసేలా బాబు చేసిన వ్యాఖ్యలపై మండి పడుతున్నారు. సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి విశాఖ నుంచే శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకార సామాజిక వర్గ నేతలంతా ఏకమవుతున్నారు. బాబు వ్యాఖ్యలను ఖండించిన వైఎస్సార్‌సీపీ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మత్స్యకారులు చేపట్టే ఆందోళనకు సంపూర్ణ మద్దతు పలకనుంది. గడిచిన పదిరోజులుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న మత్స్యకారులకు సంఘీభావం తెలిపేందుకు వైఎస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణతో సహా ఆ పార్టీ మత్స్యకార సామాజిక వర్గ నేతలు తరలి రానున్నారు. ఎస్టీలో చేర్చేందుకు బాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేంత వరకు మత్స్యకారులతో కలిసి ఉద్యమించనున్నారు.

సీఎం క్షమాపణ చెప్పాలి



సీతమ్మధార(విశాఖ ఉత్తర): మత్స్యకారులను కించపరిచే విధంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం బాధాకరం. విజన్‌లేని నాయకుడు చంద్రబాబునాయుడు. దివంగత నేత వైఎస్‌రాజశేఖరరెడ్డి మాట ఇస్తే.. మడం తిప్పేవారు కాదు. చంద్రబాబుకు మాట తప్పడం అలవాటు. గంగ పుత్రులు కన్నీళ్లు పెట్టుకుంటే బాబుకు పతనం తప్పదు. చంద్రబాబు తక్షణమే క్షమాపణ చెప్పాలని బీడీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పక్కి దివాకర్ డిమాండ్ చేశారు.

ద్వారకానగర్(విశాఖపట్నం): మత్స్యకారులంటే అంత అలుసా..? హుందాగా వ్యవహారించాల్సింది పోయి సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన వారిని బెదిరిస్తారా.. హక్కుల కోసం పోరాడే స్వేచ్ఛలేదా... అంటూ ఏపీ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.తాతారావు సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశ్నించారు. సమస్యలు చెప్పుకోవాడానికి వెళ్లిన మత్స్యకార నాయకులను సీఎం చంద్రబాబు తీవ్రంగా అగౌరపరిచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలంటూ ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారులు అందోళన చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంను కలిసేందుకు మంత్రి గంటా శ్రీనివాసరావు, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో పోర్టు గెస్ట్‌హౌస్‌లో సీఎంను కలిసేందుకు శుక్రవారం వెళ్లారు. ఈ సమయంలో సీఎం చంద్రబాబు తమను అగౌరవ పరిచేవిధంగా మాట్లాడారాని, అత్యంత పరుషపదజాలం వాడి కించపరిచారని తాతారావు ఆరోపించారు. నాతోనే రాజకీయాలు చేస్తారా.. రాజకీయాలు చేస్తే...తాటతీస్తా... అంటూ అభ్యంతరకర పదజాలంలో దూషించడం దారుణమన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలోకి మార్చాలని తాము అడగలేదని, టీడీపీ ప్రభుత్వమే ప్రకటించిందని గుర్తుచేశారు. అయితే ఆ హామీని నెరవేర్చాలని మాత్రమే కోన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నామన్నారు. ఎస్.టి. జాబితలో చేర్పిస్తామని ఇచ్చిన హామీను ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని మాజీ కార్పొరేటర్ నీలకంఠం అన్నారు. ఫిషింగ్ హార్బర్‌కు చెందిన ఏపీ మేషన్స్‌డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సి. అప్పారావు మాట్లాడుతూ మత్స్యకారులంటే చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. తీర ప్రాంతంపై ఉన్న హక్కును చట్టబద్ధం చేయాలని, సముద్రం తీరప్రాంతం నుంచి మమ్ముల్ని దూరం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. రిలే దీక్షకు సంఘీభావం తెలిపిన నాయకులు ఖాదీ, చేనేత వృత్తుల శాఖ చైర్మన్ చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, తీరప్రాంత వాడబలిజి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పీరుపల్లి రాజా, కన్వీనర్ మూగి శ్రీరామూర్తి, విశాఖ కోస్టల్ మేకనైజడ్ ఫిషింగ్ బోట్ అపరేటర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ బర్రి కొండబాబు, వాసుపల్లి కృష్ణారావు, కోమర అప్పలరాజు,పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): మత్స్యకారులపై సీఎం చేసిన వాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం నగరంలోని శివాజీపాలెంలో సంఘ కార్యాలయంలో మత్స్యకారులు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు మత్స్యకారులను కించపరిచే విధంగా చేసిన వాఖ్యలపై మండిపడ్డారు. శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులంతా ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు. సమస్యలు చెప్పుకోవాడానికి వెళ్లిన మత్స్యకార నాయకులను సీఎం చంద్రబాబు తీవ్రంగా అగౌరవ పరిచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకూ ఆందోళనలు కొనసాగిస్తామని.. అవసరమైతే చేపల వేట నిలిపేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కోదండరామయ్య, పీరుపల్లి రాజీ ఎం. సూర్యనారాయణ, మూగి శ్రీరామూర్తి, మాజీ కార్పొరేటర్లు నీలకంఠం, వైఎస్సార్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, పులుసు జనార్ధనరావు, గంగాధర్, తెడ్డు శంకర్, తెప్పాల శాంతారాం పాల్గొన్నారు.

మత్స్యకారులే బాబుకు బుద్ధి చెబుతారు



డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): మత్స్యకారులపై సీఎం చంద్రబాబు వ్యవహరించిన తీరుపై వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్‌గాంధీ మండిపడ్డారు. విశాఖ విచ్చేసిన ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్‌హౌస్‌లో మత్స్యకారులతో ప్రవర్తించిన తీరు అవమానకరంగా..చాలా బాధాకరంగా ఉందన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చమని విన్నవించుకుంటే..తొక్కతీస్తా..తాటతీసాకత మాట్లాడడం గర్హనీయమన్నారు. బాబు తనను తాను హిట్లర్‌గా, లాడెన్‌గా అనుకుంటూ ఆ తీరును ప్రవర్తిస్తే ఎవరూ చూస్తూ ఊరుకోరని, మత్స్యకారులకు చేప పొలుసు తీయడమే కాదు..చంద్రబాబు పొగరు కూడా తీయడం తెలుసుననే విషయం ఎరిగి,తీరు మార్చుకోవాలని హితవు పలికారు. చంద్రబాబుకు కొద్ది కాలంలోనే ప్రజలు బుద్ధి చెప్పనున్నారని పేర్కొన్నారు.

ఫేస్‌బుక్ ప్రేమ పేరిట వంచన

- స్టీల్‌ప్లాంట్ స్టేషన్‌లో బాధిత యువతి ఫిర్యాదు
- పరారీలో స్టీల్‌ప్లాంట్ అధికారి

ఉక్కునగరం (గాజువాక): ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన యువతితో ప్రేమగా నటించి కొన్నాళ్లు సహజీవనం చేసి మోజు తీరాక మొహం చాటేసిన స్టీల్‌ప్లాంట్ అధికారిపై బాధిత మహిళ స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. స్టీల్‌ప్లాంట్ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన కృష్ణపాల్ సింగ్ స్టీల్‌ప్లాంట్ మిల్స్ విభాగంలో జూనియర్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. కొన్నాళ్ళ నుంచి ఫేస్‌బుక్‌లో పరిచయం పెంచుకొని ఢిల్లీ యువతిని మాయమాటలతో నమ్మించాడు.దీంతో ఆమె ఢిల్లీ నుంచి స్టీల్‌ప్లాంట్ వచ్చేసింది. టౌన్‌షిప్ సెక్టర్–6లోని 203 /12 క్వార్టర్‌లో మూడు నెలలపాటు ఇద్దరూ సహజీవనం చేశారు. తర్వాత తనకు వేరే ప్రాంతంలో ఉద్యోగం వచ్చిందని, తన ఇంటికి తీసుకువెళ్తానని నమ్మించి క్వార్టర్ ఖాళీ చేశాడు. అక్కడ నుంచి ఆమెను తీసుకుని ఢిల్లీ చేరుకున్నాడు. ఢిల్లీ స్టేషన్‌లో ఆమెను కూర్చోబెట్టి లగేజి లాకర్‌లో పెట్టి వస్తానని చెప్పి పరారయ్యాడు. మోసపోయానని గ్రహించి అతని కోసం ఆమె శుక్రవారం స్టీల్‌ప్లాంట్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్టీల్‌ప్లాంట్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.


స్టీల్‌ప్లాంట్ అధికారి కృష్ణ పాల్ సింగ్(ఫైల్)

గిరిజన మూగబాలికకు వైఎస్సార్ సీపీ ఆర్థిక సాయం

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): దువ్వాడ వీఎస్ఇజెడ్‌లో లైంగికదాడికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన మూగబాలికను వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్, ఆ పార్టీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, పలువురు నాయకులు శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. బాలిక తక్షణ అవసరాలు(మెడికల్ సాయం) కోసం పార్టీ సీఈసీ సభ్యుడు కంపా హనోక్ రూ.10వేలు తైనాల, మళ్ల చేతుల మీదుగా అందజేశారు. పరామర్శించిన వారిలో దక్షిణ, గాజువాక, తూర్పు, ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్తలు కోలా గురువులు, తిప్పల నాగిరెడ్డి, వంశీకృష్ణ శ్రీనివాస్, సత్తి రామకృష్ణారెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పక్కి దివాకర్, రవిరెడ్డి, రాష్ట్ర నాయకుడు బొల్లవరపు జాన్‌వెస్లీ, బీసీసెల్ నగర అధ్యక్షుడు కె.రామన్నపాత్రుడు, బోని శివరామకృష్ణ, బత్తిన నాగరాజు, పీతల వాసు, సమయం హేమంత్‌కుమార్ ఉన్నారు.


నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భారత్‌లోనే కిడ్నీ రోగులెక్కువ

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ) : భారతదేశంతో పాటు ప్రపంచ దేశాల్లో కిడ్నీ వ్యాధి గ్రస్తులు పెరుగుతున్నారని ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ మాజీ ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు తెలిపారు. వీరికి ఖరీదుతో కూడిన హెమో డయాలసిస్ చేయాల్సి ఉంటుందన్నారు. పేదలకు అందుబాటులో ఉండే విధంగా ప్రైవేట్, పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో హెమో డయాలసిస్ సెంటర్లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు హెమో డయాలసిస్ ఉపశమనాన్ని ఇస్తుందని, వీరు కచ్చితంగా కిడ్నీ మార్పిడి చేసుకోవాలని అన్నారు. అవయవ మార్పిడి చట్టాలను అనుసరించి కిడ్నీ వ్యాధిగ్రస్తుని బంధువులు మాత్రమే కిడ్నీ దానం చేసేందుకు అర్హులని చెప్పారు. ప్రమాదాల్లో మరణించిన, బ్రెయిన్ డెడ్ అయిన వారి కిడ్నీలను కెడావర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా అమర్చే వెసులుబాటు లభించిందన్నారు. జీవన్‌దాన్ ద్వారా నమోదు చేసుకున్న దీర్ఘకాల కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఇలా వచ్చిన కిడ్నీలను అమర్చేవీలుందన్నారు. అనంతరం డాక్టర్ రవిరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్, కేజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎ.భాగ్యలక్ష్మి, డాక్టర్ సి.జయరాజ్, పీడియాట్రిక్ సర్జరీ హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ యూనివర్సిటీ మాజీ వీసీని సత్కరిస్తున్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్, కేజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, తదితర వైద్యులు

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్‌పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.

కవి: ఎఱ్ఱా ప్రెగ్గడ (ఎఱ్ఱన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎఱ్ఱన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎఱ్ఱన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎఱ్ఱన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎఱ్ఱన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.

హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎఱ్ఱన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.

ఎఱ్ఱన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎఱ్ఱన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.

కవిత్రయంలో మూడవ వాడు ఎఱ్ఱన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.

సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎఱ్ఱన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎఱ్ఱన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
   ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
   సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
   పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
   పౌర్ణమి నాటి *రజనీకరబింబం* ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లవ
3. కైరవం = కలువ, కల్హారం, కుముదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు–వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. దీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట
నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.

ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చీవారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్' పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో





29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

జీఎస్టీ కోర్సు దరఖాస్తు గడువు ఈనెల 10

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో నిర్వహిస్తున్న నెలరోజుల కాలవ్యవధి కలిగిన జీఎస్టీ కోర్సులో ప్రవేశాలకు ఈ నెల 10వ తేదీతో గడువు ముగియనుందని ప్రవేశాల సంచాలకుడు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. దరఖాస్తు రుసుముగా రూ.500 చెల్లించాలి. ప్రవేశ సమయంలో ఫీజుగా రూ.5 వేలు చెల్లించాల్సి ఉంటుంది. డిగ్రీ విద్యార్హత కలిగిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులు. ప్రతీ రోజు సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. పూర్తి సమాచారం ఏయూ వెబ్‌సైట్ www. andhrauniversity.edu.in/doa నుంచి పొందవచ్చు.

'వైజాగ్ పింక్ రన్' రేపు

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఆదివారం ఉదయం 5 గంటలకు 'వైజాగ్ పింక్ రన్' నిర్వహించనున్నట్టు మిలింద్ సోమన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల ఆరోగ్యం, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో రోజురోజుకీ ఈ తరహా క్యాన్సర్ కేసులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తనిష్క్ షోరూం అధినేత రాణా ఉప్పలపాటి మాట్లాడుతూ రన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని యునైటెడ్ సిస్టర్స్ ఫౌండేషన్, సన్‌ఫ్లవర్ స్పెషల్ స్కూళ్లకు అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు వీఐపీ రోడ్డులోని తనిష్క్ షోరూంలో శనివారం సాయంత్రం 6 గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్ 0891–6952333లో సంప్రదించాలన్నారు.

దక్షిణాసియాకు ఐసీజీ నౌక

విశాఖసిటీ: వివిధ దేశాలతో పరస్పర సహకార ఒప్పందాల్ని బలోపేతం చేసేందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ) నౌక గురువారం దక్షిణాసియా దేశాల పర్యటనకు బయలుదేరింది. 105 మీటర్ల ఆఫ్‌షోర్ పెట్రోల్ నౌక ఐసీజీఎస్ షౌనాక్..పోర్టు బ్లెయిర్ నుంచి ప్రయాణం ప్రారంభించింది. కోస్ట్‌గార్డ్ డీఐజీ టి.శశికుమార్ ఆధ్వర్యంలో పర్యటన సాగనుంది. ముందుగా బంగ్లాదేశ్ చేరుకొని ఆ తర్వాత మయన్మార్, థాయ్‌లాండ్, మలేషియా దేశాల కోస్ట్‌గార్డు అధికారులతో సిబ్బంది భేటీకానున్నారు. దక్షిణాసియా దేశాల మధ్య సముద్ర ఉపరితల చర్యలు, భద్రత, పరస్పర సహకార ఒప్పందాల్ని ధ్రుడపరచుకునేందుకు ఆయా దేశాల అధికారులతో చర్చలు జరపనున్నారు.

నగరంలో నేవీ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్

భారత నౌకాదళ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ అజిత్‌కుమార్ గురువారం విశాఖ చేరుకున్నారు. తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న ఆయనకు ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ కరమ్‌బీర్ సింగ్ స్వాగతం పలికారు. ఆయన తొలిసారి తూర్పు నౌకాదళాన్ని సందర్శించిన నేపథ్యంలో నౌకాదళ సిబ్బంది గౌరవ వందనం చేశారు. ఈఎన్‌సీ కార్యకలాపాలను కరమ్‌బీర్‌సింగ్ వివరించారు. నౌకాదళ ముఖ్య అధికారులతో భేటీ అయిన అనంతరం షిప్ యార్డుని సందర్శించారు. శనివారం తూర్పు నౌకాదళంలో వివిధ విభాగాల్ని పరిశీ లించి మధ్యాహ్నం తిరుగు ప్రయాణమవుతారు.

నగరంలో నేడు

- ఉదయం 9 గంటలకు సిఐటియు కార్యాలయంలో ప్రజారోగ్యానికి బడ్జెట్ కేటాయింపుపై రౌండ్ టేబుల్ సమావేశం
- 10 గంటలకు పౌరగ్రంధాలయంలో మిద్దెతోటలు పెంపకంపై పుస్తకావిష్కరణ
- 10 గంటలకు వీజేఎఫ్‌లో మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి సమావేశం
- 10 గంటలకు కళాభారతిలో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు
- 11 గంటలకు సిండికేట్ బ్యాంక్‌లో ముద్ర లోన్స్ మేళా
- సాయంత్రం 4 గంటలకు ఖాదీ డిజైనర్ ఆఫ్ ది 2017 సత్కార కార్యక్రమం

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,760
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,200
వెండి కిలో ధర	39,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	400.00
విజయనగరం	404.00
శ్రీకాకుళం	404.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్




2 కంట్రీస్ : జ్యోతి: విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00, 2.30, 6.15,9.30, వీమ్యాక్స్ స్క్రీన్–3,11.00, 2.30, 6.30, 9.30, శ్రీరామా : విశాఖపట్నం 2552445, 11.00, 2.45, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

ప్రాజెక్ట్ జెడ్ : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562 480, 11.00, 2.30, 6.30, 9.15,

ఒక్క క్షణం : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00, కిన్నెర : మద్దిల పాలెం: 6525600, 11.00, 2.30, 6.15,9.45, మ్యాక్స్ స్క్రీన్–1,11.00, 2.30, 6.15, 9.45,

Hello(అఖిల్) : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 1.45, 5.45, 9.00, శ్రీవెంకటేశ్వర : విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

Tiger (zinda Hai) : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30, 3.00, 6.45, 10.00,

MCA : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35. 8.40, కామేశ్వరి : మద్దిల పాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00,మ్యాక్స్ స్క్రీన్–2,11.00, 2.30, 6.15, 9.45, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, చిత్రాలయ ఐనాక్స్, వరుణ్, సీఎంఆర్,

లచ్చి : వెంకటేశ్వర : ఫోన్: 2565566, 11.00, 2.30, 6.15, 9.30,

నీ ప్రేమమే నా ప్రాణం : గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,

జవాన్ : పరమేశ్వరి : కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45.

ఉన్నది ఒకటే జిందగీ : శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45,

రాజా ది గ్రేట్ : శ్రీకాంతి : 11.00, 2.45, 6.15, 9.30.

తిరుమల సమాచారం

- తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
- వసంతోత్సవం – ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

2830/20°/196.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

ప్రజా సంకల్ప యాత్ర

జన ఉత్సాహం

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండా డంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసి నట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముస లోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూ రా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కుర బపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజక వర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్ తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనం తరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?

రైతు: సోనామసూరి సార్

జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?

రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..

జగన్: ఎంత దిగుబడి వస్తుంది?

రైతు: 25 బస్తాల వరకు..

జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?

రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.

జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?

రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసి నాడు. బ్యాంకు నుంచి రెండు రోజుల కొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసు కుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది

జగన్: పాలలో అయినా మిగులుతోందా?

రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..

జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?

రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వార సత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామా న్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yaatra

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..